VISALAANDHRA Phone No. 75301
ఉదయం
★ ★ ★ Regd No. 203

విశాలాంధ్ర

703923

సంచిక 22 సంపుటి 147
విజయవాడ 11—8—72 శుక్రవారం
8 పేజీలు 15 పైసలు

విశాలాంధ్ర

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 4_70	రు. 5_00
3 నెలలకు	14_00	15_00
6 నెలలకు	28_20	30_00
సంవత్సరమునకు	56_40	60_00

దినపత్రిక 15 పైసలు
ఆదివారంసంచిక 20 పైసలు
చందా వివరాలు

ఎ. వి. యన్. కాలేజీ టీచర్ల బైఠాయింపు సమ్మె

విశాఖపట్నం, ఆగస్టు 10

రిట్రెంచ్ చేసిన టీచర్లను తిరిగి చేర్చుకోవాలని కోరుతూ మిసెస్ ఎ. వి. యన్. కాలేజీటీచర్లు 140మంది బైఠాయింపుసమ్మె ప్రారంభించారు.

రిట్రెంచ్ చేసిన టీచర్లలో తొమ్మిది మందిని మినహా మిగతా వారందరిని తీసుకోవాలని కాలేజీకమిటీ నిర్ణయించినప్పటికీ యింత వరకు వారిని చేర్చుకోలేదు.

విజయవాడ, గుంటూరులలో పికెటింగ్, నిరాహార దీక్షలు

భూగరిష్ఠ పరిమితిబిల్లులోని లొసుగుల తొలగింపుకై కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన ప్రత్యక్ష కార్యాచరణ

మొత్తం 600 మంది అరెస్టు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఆగస్టు 10

భూగరిష్ఠ పరిమితి బిల్లులోని లొసుగులు తొలగించాలని డిమాండ్ చేస్తూ కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన విజయవాడ, గుంటూరు తాలూకా కార్యాలయాల ముందు నేడు జరిగిన పికెటింగ్‌ల సందర్భంగా మొత్తం ఆరు వందల మందిని అరెస్టు చేశారు.

రెండుచోట్ల తాలూకా కార్యాలయాల ముందు దళాలవారి నిరాహారదీక్షలు ప్రారంభమయ్యాయి.

గుంటూరు పట్టణ కమ్యూనిస్టు ఆర్గనైజింగ్ కమిటీ కార్యాలయంనుంచి కమ్యూనిస్టు పార్టీ, కార్మికసంఘాలకు చెందిన 300 మంది కార్యకర్తలు అరుణపతాకాలు, బేనర్లు, ప్లే కార్డులుధరించి ఊరేగింపుగా బయలుదేరారు.

భూపరిమితి బిల్లులోని లొసుగులను తొలగించాలని, ఈ బిల్లును పేదల కనుకూలంగా మార్చాలని, ఆహార ధాన్యాల ధరలను అదుపులో వుంచాలని, క్షామ పరిస్థితులను యుద్ధ ప్రాతిపదికపై పరిష్కరించాలని, కిలోబియ్యం 75 పైసలకు అమ్మించాలని నినదిస్తూ జిన్నాటవర్, హిందూ కాలేజి రోడ్డు, ఓవర్ బ్రిడ్జిమీదుగా ప్రదర్శన తాలూకా ఆఫీసుకు చేరుకుంది.

తాలూకా ఆఫీసు ముందు ప్రదర్శకులు 1½ గంటసేపు మహోత్సాహంతో నినదిస్తూ పికెటింగ్ జరిపారు, తాలూకా ఆఫీసులోకి రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి.

తరువాత డి యస్ పి సర్కిల్ ఇన్‌స్పెక్టరు, సబ్ ఇన్‌స్పెక్టరు, రెండు రిజర్వు పోలీసువ్యానులతోవచ్చి పికెటింగ్ చేస్తున్న వారందరినీ అరెస్టు చేశారు.

అరెస్టయిన వారిలో శాసనమండలి సభ్యులు శ్రీ కనపర్తి నాగయ్య, పట్టణ కమ్యూనిస్టు ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి శ్రీ వి. గంగాధరరావు, పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు జి. ఎ కృష్ణారావు గోగినేనిసూర్యనారాయణ, వి.కోటేశ్వరరావు యం. మాలకొండనాయుడు, కె రామచంద్రరావు, కె. చెన్నయ్య, టి. వెంకటేశ్వరరావు, విద్యార్థి నాయకులు శ్రీ నారాయణ, టి. శ్రీరామమూర్తి వున్నారు.

అరెస్టయిన వారిలో 6 గురు మహిళలు కూడా వున్నారు.

విజయవాడలో

కృష్ణాజిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ మాలెంపాటి దాలభాస్కరరావు విజయవాడ పికెటింగ్‌కు నాయకత్వం వహించారు.

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి, పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ బూరాడ శీతారామయ్య నాయకత్వాన నిరాహారదీక్ష ప్రారంభ మయింది.

పికెటింగ్ దళాలవారీగా జరిగింది, మొదటి దళానికి శ్రీ దాలభాస్కరరావు నాయకత్వం

(మిగతా 2వ పేజీలో)

దరల పెరుగుదలను అరికట్టడంలో ప్రభుత్వ వైఫల్యం: లోక్ సభలో అన్ని పక్షాల విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 10

ధరల పెరుగుదలను అరికట్టడంలో పూర్తిగా విఫలమయిన ప్రభుత్వాన్ని నేడు లోక్ సభలో అన్ని పక్షాలకు చెందిన సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

ప్రభుత్వ తప్పుడు ఆర్థిక విధానాల ఫలితంగానే యీ ధరలు పెరిగాయని సభ్యులు అన్నారు

ఈ సమస్యపై సభ మూడు గంటలే చర్చించవలసి వున్నప్పటికి సభ్యులందరు పాల్గొనేందుకు అవకాశం కల్పించే ఉద్దేశంతో చర్చ కాలాన్ని 5 గంటలకు పొడిగించారు.

చర్చను సిండికేట్ సభ్యులు శ్రీ ప్రసన్నభాయ్ మెహతా ప్రారంభిస్తూ ధరల పెరుగుదలవల్ల సామాన్య మానవుని పరిస్థితి పూర్తిగా దెబ్బతిన్నదన్నారు.

ప్రజలకు ప్రయోజనకరమైన ప్రణాళిక

(మిగతా 2 వ పేజీలో)

సైన్యాల ఉపసంహరణపై భారత్-పాక్ సైనిక ప్రతినిధుల చర్చలు ప్రారంభం

సుచేత్‌గర్, ఆగస్టు 10

భారత్.పాక్ సైనిక ప్రతినిధులు నేటి ఉదయం సుచేత్‌ఘర్ వద్ద చర్చలు ప్రారంభించారు.

సిమ్లా ఒప్పందానికి సంబంధించిన సైనిక ఉపసంహరణ సమస్యగూర్చి వారు చర్చలు జరుపుతున్నారు,

చర్చలు జరుగుతున్న సుచేత్‌ఘర్ గ్రామం జమ్మూకు 3 కి. మీ. దూరంలో వుంది.

భారత సైన్యాధ్యక్షుని తరపున లెఫ్టినెంట్ జనరల్ భగత్, పాక్ సైన్యాధ్యక్షుని తరపున లెఫ్టినెంట్ జనరల్ అబ్దుల్ హమీద్ ఖాన్ చర్చలు జరుపుతున్నారు.

అంతర్జాతీయ పరిహద్దుకు సైన్యాల ఉపసంహరణ, జమ్ము-కాశ్మీర్ రంగంలో వాస్తవాధీన రేఖ నిర్ధారణ వగైరా సమస్యలపై వారు చర్చిస్తారు.

పాక్ లెఫ్టినెంట్ జనరల్ హమీద్‌ఖాన్ ఉదయం సైనికవాహనంలో సియాల్కోట్ రంగంనుంచి సుచేత్‌పూర్‌కు వచ్చారు

భారత లెఫ్టినెంట్ జనరల్ శ్రీ భగత్ ఆయనకు స్వాగతమిచ్చారు. చర్చలు జరుగుతున్న ప్రదేశం భారత్ భూభాగంలో వుంది.

శ్రీ భగత్ అంతకు మునుపు ఉదయ

(మిగతా 3 వ పేజీలో)

ఏమెన్ రిపబ్లిక్ ప్రధాని-ఢిల్లీరాక

న్యూఢిల్లీ, ఆగస్టు 10

ఏమెన్ రిపబ్లిక్ ప్రధాని మొహిసిన్ అహమ్మద్ నేటిఉదయంఇక్కడకు చేరుకున్నారు

ప్రధాని శ్రీమతి గాంధీ ప్రభృతులు ఆయనకువిమానాశ్రయంలోస్వాగతంచెప్పారు

ఏమెన్ ప్రధాని భారత్‌లో 10 రోజులపాటు పర్యటిస్తారు.

ఈ ఈరోజు మధ్యాహ్నం ఆయన ప్రధాని శ్రీమతి గాంధీతో చర్చలు జరుపుతారు స్వాతంత్ర్య రజతోత్సవాల సందర్భంగా భారత్‌లో పర్యటించడం తనకెంతో సంతోషంగా వున్నదని ఆయన విమానాశ్రయంలో విలేకరులతో అన్నారు.

జంటనగరాల్లో విద్యార్థులచే క్లాసుల బహిష్కరణ

మతతత్వ వ్యతిరేక దినం పాటింపు

హైదరాబాద్, ఆగస్టు 10

జంట నగరాలలో హైస్కూల్, జూనియర్ కాలేజి, కాలేజీల విద్యార్థులు నేడు క్లాసులను బహిష్కరించి మతతత్వ వ్యతిరేక దినాన్ని పాటించారు

హైదరాబాద్ స్టూడెంట్ ఫెడరేషన్, నేషనల్ స్టూడెంట్సు యూనియన్, సోషలిస్టు యూత్ ఫారంలలో ఏర్పడిన మతతత్వ వ్యతిరేక దిన కమిటీ యిచ్చిన పిలుపు మేరకు ఈ బహిష్కరణను పాటించారు.

క్లాసులను బహిష్కరించిన విద్యార్థులు నిజాం కాలేజీ గ్రౌండ్సులో సమావేశమయ్యారు సమావేశంలో అనేకమంది విద్యార్థి నాయకులు ప్రసంగించారు.

ఆర్. యస్. యస్, జమైత్-ఎ-ఇస్లామి యితర మతతత్వ సంస్థలను వెంటనే నిషేధించాలని సమావేశంలో ప్రసంగించిన వక్తలందరు డిమాండ్ చేశారు ఈ సంస్థలపై తక్షణమే ప్రభుత్వం చర్య తీసుకోనట్లయితే తామే ప్రత్యక్ష కార్యాచరణకు తలపడవలసి వస్తుందని హెచ్చరించారు.

హైదరాబాద్ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ యస్. సదానంద్ మాట్లాడుతూ మతతత్వ సంస్థలు ప్రత్యేకంగా

(మిగతా 2 వ పేజీలో)

"దేశంలో ఆకలితో ఎవరు చస్తున్నారు వారి కాలం తీరి చస్తున్నారు గాని."

భీమవరంలో ఆగస్టు 15 న ప్రజా ప్రదర్శన

పశ్చిమగోదావరిజిల్లా కమ్యూనిస్టు సమితి నిర్ణయం

ఏలూరు, ఆగస్టు 9

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన భూ సంస్కరణల బిల్లులోని లొసుగులను తొలగించాలని, ప్రజాభిప్రాయానికి అనుకూలంగా బిల్లును మార్పించేందుకు ప్రభుత్వంమీద ఒత్తిడి తెచ్చేందుకు, బిల్లులోవున్న కొన్ని మంచి అంశాలపై భూస్వాముల వర్గాలు చేస్తున్న దాడిని ఎదుర్కొనేందుకు, పశ్చిమ గోదావరిజిల్లా భీమవరంలో ఆగస్టు 15 వ తేదీన పెద్ద ప్రజా ప్రదర్శన జరపాలని నిన్న ఇక్కడ శ్రీ కో[illegible] సుబ్బారావు అధ్యక్షతన సమావేశమైన జిల్లాకమ్యూనిస్టు సమితి కార్యవర్గం నిర్ణయించింది. సమావేశానికి ప్రదేశ్ కమ్యూనిస్టు నాయకులు శ్రీ యం. వి. యస్. సుబ్బరాజు రాష్ట్ర కార్యవర్గ నిర్ణయాన్ని వివరించారు.

అన్నిగ్రామాలనుంచి యీ ప్రదర్శనను జయప్రదం చేసేందుకు పెద్దఎత్తున ప్రజా సమీకరణ జరగాలని, అన్ని గ్రామాలలో సభలు జరిపి దీనిపై తగిన కార్యక్రమాలు చేపట్టాలని విజ్ఞప్తి చేసింది.

ఈ ప్రజా ప్రదర్శనలోనూ, బహిరంగ సభలోనూ ప్రదేశ్ కమ్యూనిస్టు నాయకులు శ్రీ చి. యల్లమందారెడ్డి పాల్గొంటారు. అధిక ధరలకు వ్యతిరేకంగా అన్ని తాలూకా కేంద్రాలలోనూ వెంటనే చౌక డిపోలు తెరిపించేందుకు కిలో బియ్యం 80 పైసలకే అమ్మించేందుకు ఆందోళనను తీవ్రతరం చెయ్యాలని నిర్ణయించారు.

పికెటింగ్

(1 వ పేజీ తరువాయి)

సహించారు.

నినాదాలు చేస్తూ మొదటిదళం పికెటింగ్ ప్రారంభించింది.

శ్రీ [illegible] ముఖ్యమంత్రికి పంపించాలని కోరుతూ తహశీల్దారుకు ఒక మెమొరాండాన్ని సమర్పించారు. పికెటింగ్ చేస్తున్న వారిని పోలీసులుఅరెస్టు చేశారు.

పది దళాలు యీ విధంగా పికెటింగ్ జరిపాయి.

పది దళాలకు చెందిన మూడు వందల మందిని పోలీసులు అరెస్టు చేశారు.

అరెస్టు కాబడిన వారిలో మహిళలుకూడ వున్నారు.

మెమొరాండం

ఆరు డిమాండ్లతో కూడిన మెమొరాండం తహశీల్దారుకు సమర్పించబడింది.

కృష్ణా డెల్టా భూమిని రెండు పంటల భూమిగా వర్గీకరించాలని, గొట్టపు బావులు మొదలైన నీటి వసతుల క్రింద సాగయ్యే భూములను మాగాణి భూములుగా పరిగణించాలని, అధికారులకు గల నిరంకుశాధికారాలను తొలగించాలని డిమాండ్ చేయబడింది.

1970 నుండి చట్టాన్ని అమలు పరచాలని, దేవాదాయ, ధర్మాదాయ భూములకు కూడా నిర్దిష్ట పరిమితి వర్తింపచేయాలని, పండ్ల తోటలను రెండు కార్ల మాగాణి భూమికి సమానంగా పరిగణించాలని డిమాండ్ చేయబడింది.

నిరాహార దీక్ష

(శ్రీ బూరాడ సీతారామయ్య నాయకత్వాన మిగతా 3 వ పేజీలో)

న్యూఢిల్లీ, ఆగస్టు 10

రాజ్యాంగం హామీ యిచ్చిన ప్రాథమిక హక్కులను సవరించే హక్కు పార్లమెంటుకు ఉందా? లేదా? అన్న విషయం పునఃపరిశీలించడానికి సుప్రీంకోర్టు నిర్ణయించింది.

మిలటరీ ఇంజనీర్ సర్వీసులు

గోల్కొండ వద్ద సెంట్రల్ మెయిన్‌టెనెన్స్ స్టేషన్ ఏర్పాటు చేయుటకు టెండర్లు దాఖలు చేయుటకై దరఖాస్తులు కమాండర్ వర్క్సు ఇంజనీర్స్, నార్త్, సికింద్రాబాదు వారిచే 25-8-1972 వరకు కోరబడుచున్నవి. ఎస్టిమేషన్ మొత్తం 1.73 లక్షలు. వివరాలకు 16-8-1972 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

davp—683 (521)/72.

తెలుపు ఆయింట్‌మెంట్

బి-టెక్స్

తామర, దురద, కురుపులకు

బి-టెక్స్ బొంబాయి

తెలుగులో సోవియట్ బుక్స్

			పేజీలు	రు. పై.
1.	వేర్వేరు చక్రాలు	మతియేవ్	20	0-50
2.	వర్షంలో నక్షత్రాలు	నికోలాయ్ నొసోవ్	105	2-00
3.	చిన్నారి కోడిపుంజు బంగారు మేనిగాను	టోల్‌స్టోయ్	24	0-60
4.	కొమ్ముల గొర్రెపిల్ల	ముహుర్‌బేక్ బెయ్‌షెనాలియేవ్	24	0-80
5.	అన్నిటికంటె బలమైన దెవరు?	వలేరియ్‌సూస్లోవ్	24	0-80
6.	మొసలి దాచేసిన సూర్యుడు	కొర్నెయ్‌చుకోవస్కీ	24	0-50
7.	ఉన్నారు ఇలాంటి అబ్బాయిలు	అగ్నియాబర్తో	16	0-50
8.	కథలు	గోర్కీ	182	2-40
9.	జమీల్యా	ఐత్ మాతోవ్	100	0-40
10.	తొలి ఉపాధ్యాయుడు	,,	104	0-70
11.	హనీకేక్స్ పెదతాతా- తాయం పెదతాతా	తాత్యానా మావ్రినా	24	1-00
12.	నిత్యజీవితంలో భౌతిక శాస్త్రం II	యాకోవ్ పెరెల్మాన్	204	3-70
13.	ప్రాచ్య ప్రపంచంలో జాతీయ విమోచనోద్యమం	వి. ఐ. లెనిన్	165	1-40
14.	కార్మికవర్గం-అంతర్జాతీయత	,,	410	2-60
15.	నీలం నోట్‌బుక్	ఇ. కజకెవిచ్	185	2-50
16.	అతివాద బాల్యచాపల్యమూ - పెటీబూర్జువా మనస్తత్వమూ	వి. ఐ. లెనిన్	44	0-60
17.	మార్క్సిస్టు రాజకీయ ఆర్థిక శాస్త్ర మూలసూత్రాలు	లియోంటివ్	136	4-00
18.	సోవియట్ విద్యాలయాలు - బోధనా సమస్యలు	మకరెంకొ	228	3-00
19.	మనం చూడని ప్రపంచం	లెవెనొవ్‌స్కీ	208	4-40
20.	ప్రేమ జ్యోతి	చెకోవ్‌స్కీ	393	4-00
21.	ఆధునిక చరిత్ర	ఎ. వి. ఎఫిమోవ్	603	9-00
22.	తత్వశాస్త్ర సంక్షిప్త చరిత్ర	క్లియవిక్	100	1-70
23.	మార్క్సిస్టు తత్వశాస్త్రము	వి. ఆఫనాసియేవ్	515	5-00
24.	వచ్చాయి మంచి రోజులు	ఎమ్. సెల్‌మాక్	230	3-00

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
ఏలూరు రోడ్డు - విజయవాడ-2.
విశాలాంధ్ర బుక్ హౌస్
సుల్తాన్ బజార్ - హైద్రాబాద్

ADMARK

లోక్‌సభలో విమర్శ

(1 వ పేజీ తరువాయి)

లను తయారు చేయలేకపోవటం, చేసిన వాటిని అమలు పరచలేకపోవటమే యీ పరిస్థితికి కారణమని కాంగ్రెస్ సభ్యులు శ్రీ ఆర్. డి. భండారి అన్నారు.

అత్యవసర వస్తువుల ఉత్పత్తిని పూర్తి ప్రభుత్వ రంగం క్రింద తీసుకోవాలని ఆయన సూచించారు.

బెనర్జీ నిశిత విమర్శ

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ యస్. యం. బెనర్జీ మాట్లాడుతూ ధరల పెరుగుదలను అరికట్టటంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు.

దేశం స్వాతంత్ర్య రజతోత్సవాలు జరుపుకుంటున్న యీ సమయంలోనే లక్షలాది మంది ప్రజలు తిండిలేక మలమల మాడి పోతున్నారని శ్రీ బెనర్జీ అన్నారు.

ఈ వైఫల్యాన్ని ప్రభుత్వం బాహాటంగా అంగీకరించి, పరిస్థితిని ఎదుర్కొనటంలో అన్ని రాజకీయ పార్టీల సహకారాన్ని తీసుకోవాలని కోరారు.

ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకుని, చౌక డిపోల ద్వారా నిత్యజీవిత వస్తువుల పంపిణీని చేపట్టాలని శ్రీ బెనర్జీ సూచించారు. జౌళి, పంచదార పరిశ్రమలను జాతీయం చేయాలని డిమాండ్ చేశారు.

గుప్త ధనాన్ని వెలికి తెచ్చేందుకు పెద్ద నోట్ల చలామణిని రద్దుచేయాలని కోరారు.

ధరలు పెరిగిన దృష్ట్యా ఉద్యోగుల కరువుభత్యాన్ని మరోసారి పెంచాలన్నారు, జీవన వ్యయ సూచికలను ప్రభుత్వం ఎందుకు ప్రకటించటంలేదని శ్రీ బెనర్జీ ప్రశ్నించారు.

తరువాత కాంగ్రెసు సభ్యులు శ్రీ బి. ఆర్. భగత్ మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థద్వారా అన్ని వస్తువులను పంపిణీ చేయాలని కోరారు.

డి. ఎం. కె. సభ్యులు శ్రీ వరదరాజన్ మాట్లాడుతూ గందరగోళంగా వున్న దేశ ఆర్థికవ్యవస్థకు యిది చిహ్నమన్నారు.

మార్క్సిస్టుపార్టీ సభ్యులు శ్రీ జ్యోతిర్మయిబాసు ప్రభుత్వం బ్లాక్ మార్కెటీర్లను, ధాన్యం నిల్వదార్లను రక్షిస్తున్నదని విమర్శించారు.

ధరల పెరుగుదలకు బడా వ్యాపారస్తులే కారణమని శ్రీ అమృత నహాటా (కాం) అన్నారు.

శాంతికి సోషలిస్టు, వర్ధమాన దేశాల ఐక్యత

డాక్టర్ రాజబహదూర్ గౌడ్ వివరణ

హైద్రాబాద్, ఆగస్టు 10

సోషలిస్టు దేశాలు, వర్ధమాన దేశాలు సమైక్యంగా నిలబడగలిగితే ప్రపంచంలో సుస్థిర శాంతి, భద్రత వుండగలవని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి డాక్టర్ రాజబహదూర్ గౌడ్ నిన్న ఇక్కడ ఇస్కస్ ఆధ్వర్యాన ఏర్పాటయిన సభలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

భారత్-సోవియట్ మైత్రీ, శాంతి, సహకార ఒప్పందం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా యీ సభ ఏర్పాటయింది. హైద్రాబాద్ ఇస్కస్ భారత స్వాతంత్ర్య రజతోత్సవం సందర్భంగా వారోత్సవాలను నిర్వహిస్తున్నది. వారోత్సవం సందర్భంగా రష్యన్‌భాష నేర్చుకుంటున్న విద్యార్థుల సెమినార్లను, ఉచిత వైద్య సలహా కేంద్రాన్ని, లాయర్లు, టీచర్లు, విద్యార్థుల, తదితర కమిషన్‌లను నిర్వహిస్తుంది.

భారత్ - సోవియట్ మైత్రీ ఒప్పందం రెండు మహత్తర దేశాల మధ్య ఐక్యత, మైత్రిని పటిష్టవంతం చేసిందని డాక్టర్ గౌడ్ అన్నారు. అన్ని రకాలుగా భారత దేశాన్ని దోచుకోవాలని పశ్చిమ దేశాలు ఎప్పుడూ భావించాయి. అయితే సోవియట్ యూనియన్ తనలాగానే భారత దేశాన్ని సమాన స్థాయి గల భాగస్వామిగా తీసుకున్నది.

మైత్రీ ఒప్పందాన్ని ప్రస్తావిస్తూ యిది సైనిక ఒప్పందం వంటిది కాదన్నారు. ఈ ఒప్పందం బంగ్లాదేశ్ ఆవిర్భావానికి దోహదం చేసిందని పేర్కొన్నారు.

అంతకుముందు రష్యన్‌భాషా క్లాసుల ఛైర్మన్ శ్రీ సి. సుదర్శన్ ఆహ్వానితులకు స్వాగతం చెప్పారు.

తరువాత మేజర్ ఇరిగేషన్ శాఖామంత్రి శ్రీపి. నరసారెడ్డిమాట్లాడుతూరెండుమహత్తర దేశాలమధ్య జరిగిన యీ ఒప్పందం శాంతి లక్ష్య సాధనకు దోహదం చేస్తుందన్నాడు. రెండు దేశాల మధ్య దీర్ఘకాలంవున్న సుహృద్భావ సంబంధాల పర్యవసానమే యీఒప్పందం అని శ్రీనరసారెడ్డి అన్నాడు.

సోవియట్ యూనియన్ చేస్తున్న ఆర్థిక సహాయం అత్యంత విలువైనది. అంతేకాక క్లిష్ట సమయంలో మనకు గట్టి అండగా సోవియట్ యూనియన్ వున్నదని ఆయన చెప్పారు.

మైత్రీ ఒప్పందాన్ని వ్యతిరేకిస్తున్న దేశంలోని కొన్ని అభివృద్ధి నిరోధక శక్తులకు ప్రజలు తగిన గుణపాఠం నేర్పాలని అన్నారు.

తరువాత హిందుస్తాన్ ఏయిరోనాటిక్స్ లిమిటెడ్ చీఫ్ అడ్వయిజర్ తెరెవ్ మాట్లాడుతూ భారత్ పారిశ్రామిక రంగానికి సోవియట్ అందచేసిన సహాయంవల్ల 70 ప్రాజెక్టులు కీలకమైన పాత్రను వహిస్తున్నాయన్నారు. ఈ 70 ప్రాజెక్టులలో కనీసం 10 ప్రాజెక్టులు ప్రత్యేకమైనవని, ప్రపంచంలో ఎక్కడా ఇటువంటి ప్రాజెక్టులు లేవని తెలిపారు.

సభకు అధ్యక్షత వహించిన మనోహర్ రాజ్ సక్సేనా వందనసమర్పణ చేశారు.

అంతకుముందు హైదరాబాద్ సిటీ ఇస్కస్ కార్యదర్శి డాక్టర్ పద్మావతిశాస్త్రి ఆహ్వానితులకు స్వాగతం చెప్పారు.

రష్యన్‌భాషలో ఉన్నత విద్యకై సోవియట్ యూనియన్ వెళ్ళుతున్న శ్రీమతి జాదేద్‌రాణి, కుమారి సి విజయలకు అంతకు ముందు సన్మానం జరిగింది.

సభా ప్రారంభానికి ముందు శ్రీ నరసారెడ్డి ఫొటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు.

సభ అనంతరం సోవియట్ సినిమాలను ప్రదర్శించారు. హైద్రాబాద్ నగరంలో సోవియట్ పౌరులు పెద్ద సంఖ్యలో సమావేశానికి హాజరు కావటం ప్రత్యేకత.

లక్షా61వేలఎకరాలు నిమ్మ, కొబ్బరితోటలు

హైద్రాబాద్, ఆగస్టు 10

దాదాపు 1,61,000 ఎకరాలు నిమ్మ, కొబ్బరితోటలు, మెట్టభూములుగా భూపరిమితి చట్టంలో చేర్చబడినాయి.

ఈ తరహా భూముల్ని రెండు పంటలు పండే మాగాణి భూమిక్రింద చేర్చాలని రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కోరుతున్నది.

జిల్లాల వారిగా ఈ తరహా భూముల వివరాలు ఈ క్రింద ఇవ్వబడ్డాయి.

హెక్టార్లలో

జిల్లా	నిమ్మ 1968-69	కొబ్బరి 1968-69
శ్రీకాకుళం	16	5925
విశాఖపట్నం	158	1564
తూర్పుగోదావరి	1,752	22,108
పశ్చిమగోదావరి	3,014	4327
కృష్ణా	425	256
గుంటూరు	795	59
నెల్లూరు	3.727	89
కర్నూలు	3 158	50
అనంతపురం	6,664	160
కడప	7,884	32
చిత్తూరు	336	921
హైద్రాబాద్	35	1
మెదక్	33	1
నిజామాబాద్	54	1
మహబూబ్‌నగర్	74	
నల్లగొండ	73	
వరంగల్	469	
ఖమ్మం	99	4
కరీంనగర్	420	
అదిలాబాద్	19	
మొత్తం	29,205	35,496
మొత్తం ఎకరాలలో	73,712 1/2	88.740

దాదాపు 14 లక్షల ఎకరాలకు మినహాయింపులు

బావులు, వర్రెకాలువలక్రింద మాగాణి భూములకు

హైదరాబాద్, ఆగస్టు 10

వర్రెకాలువలు, వాగు కాలువలు, గొట్టపు బావులు, ఇతర బావుల క్రింద సాగుచేయబడే దాదాపు 14 లక్షల ఎకరాల మాగాణిభూములు 1972 భూపరిమితి బిల్లులో మాగాణి భూముల పరిధినుండి మినహాయించబడ్డాయి.

ఈ భూములు మెట్ట భూములుగానే పరిగణించబడతాయి.

ఈ భూములన్నిటిని మాగాణిభూములు గానే పరిగణించాలని రాష్ట్ర కమ్యూనిస్టు సమితి డిమాండ్ చేసిన విషయం పాఠకులకు తెలిసిందే. బావులు, ఫిల్టర్‌పాయింట్లు క్రింద వున్న భూములకు 10 శాతం రిబేట్‌ను, గొట్టపుబావుల క్రిందవున్న భూములకు20శాతం రిబేట్‌ని ఇవ్వాలని కమ్యూనిస్టుపార్టీ సూచించింది.

వివిధ జిల్లాలలో పై విధంగా మినహాయించబడిన భూముల వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

జిల్లా	మినహాయించబడిన భూమి హెక్టార్లలో	
	గొట్టపుబావులు	ఇతర బావులు
శ్రీకాకుళం	—	3055
విశాఖపట్నం	411	13,498
తూర్పు గోదావరి	7054	811
పశ్చిమ గోదావరి	36,911	11,405
కృష్ణా	10,861	8311
గుంటూరు	2526	2894
ఒంగోలు	18	36,101
నెల్లూరు	6764	25,088
కర్నూలు	—	8782
అనంతపూర్	—	49.697
కడప	388	59,688
చిత్తూరు	—	60,900
హైదరాబాద్	11	28,221
నిజామాబాద్	—	12 196
మెదక్	—	17,570
మహబూబ్‌నగర్	—	25,780
నల్గొండ	—	20,511
వరంగల్	—	21,500
ఖమ్మం	123	9167
కరీంనగర్	—	36,321
అదిలాబాద్	58	2373
మొత్తం	65,728	4,43,599
ఎకరాలలో మొత్తం	12,73,305	

వాగు కాలువలు, వర్రె కాలువల క్రింద మినహాయించబడిన భూముల వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

జిల్లా	ఎకరాలలో	
	వాగుకాలువలు	వర్రెకాలువలు
గుంటూరు	3375	
నెల్లూరు	1441	
చిత్తూరు	29,031	
కడప	8128	
అనంతపూర్	43,598	
కర్నూలు	4143	
నిజామాబాద్	1162	
మెదక్	26	267
నల్గొండ	16	8205
కరీంనగర్	17,889	1564
వరంగల్	1003	4459
హైద్రాబాద్	483	168
మొత్తం	1,09,695	15,663

జిల్లా	దేవాదాయ, ధర్మాదాయ, విద్యా సంస్థల క్రింద ఎకరాలు - సెంట్లు	వక్ఫ్ సంస్థల క్రింద ఎకరాలు - కుంటలు
శ్రీకాకుళం	13,313-76⅛	1786-87
విశాఖపట్నం	17,601-22⅛	6645-80
తూ. గో. జిల్లా	23,570-61⅛	2525-74
ప. గో. జిల్లా	15,483-24¾	1002-62
కృష్ణా	28,766-06	2349-49
గుంటూరు	44,964-67	6762-93
ప్రకాశం	25027-23	— —
నెల్లూరు	18605-20	3341-27
కడప	19348-80½	1966-07
కర్నూలు	38670-06	31171-86
చిత్తూరు	11569-57¾	6672-36
అనంతపురం	33206-56	7088-64
హైదరాబాద్	4806-40	1446-24
మెదక్	1280-38	6771-26
కరీంనగర్	1745-77	1523-14
వరంగల్	2681-33	3488-17
ఖమ్మం	13221-35	712-08
నల్గొండ	11381-27	5010-00
మహబూబ్‌నగర్	11896-25	8987-33
నిజామాబాద్	1935-24	1713-24
అదిలాబాద్	4175-12	8987-33
మొత్తం	3,42,282-42	1,23,301-09¼

ఐనవోలు పోలీసుల దురాగతం

వినుకొండ, ఆగస్టు 9

రైలులో పావలాకు అమ్ముకొని బ్రతికే పఠాన్ దిలార్‌ఖాన్ అనే వ్యక్తిని మామూలు యివ్వలేదనే కక్షతో ఐనవోలు పోలీసు స్టేషన్‌కు చెందిన ఇద్దరు కానిస్టేబుల్స్ నేటి ఉదయం 11 గంటల సమయంలో లాఠీలతో చితకబాదారు.

ఆయనవద్దవున్న రు. 23 కాజేశారు.

నేటి ఉదయం శ్రీ పఠాన్ దిలార్‌ఖాన్ ఐనవోలు స్టేషన్‌లో దిగి తిరుగు ప్రయాణం కొరకు మరో బండికై వేచియుండగా పోలీస్‌స్టేషన్‌కు చెందిన ఇద్దరు కానిస్టేబుల్స్ వచ్చి మామూలు అడిగారు.

తన బ్రతుకే కష్టంగా వున్నదని ప్రాధేయపడ్డ శ్రీ ఖాన్‌ను లాఠీలతో బాదుకుంటూ పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్ళారు. అక్కడ కూడా విపరీతంగా కొట్టి రు. 23 లాగేసి వదిలారు.

శ్రీ ఖాన్ నడువలేనిస్థితిలో వినుకొండ ఆసుపత్రిలో చేరారు.

మధిరలో మొత్తం పాఠశాలల సమ్మె

ఖమ్మం విద్యార్థులకు సంఘీభావంగా

ఖమ్మం, ఆగస్టు 9

ఖమ్మం కాలేజీ విద్యార్థి యూనియన్ కార్యదర్శి శ్రీ వి. కృష్ణమూర్తికి టి సి. యిచ్చినందుకు నిరసనగా ఖమ్మం విద్యార్థుల నిరాహార దీక్షలకు సంఘీభావంగా మధిర కాలేజీ, హైస్కూలు, బాలికల హైస్కూలు, సి. పి. ఎస్. విద్యార్థులు ఈ రోజు సమ్మె చేశారు.

ఇచ్చిన టి. సి. ని ఉపసంహరించుకోవాలని కలెక్టరుకు మెమొరాండంపంపారు.

ఖమ్మంలో నేటి నిరాహారదీక్ష దళంలో శ్రీయుతులు ఆర్. అప్పారావు, ఆర్. నారాయణ, వి. సత్యనారాయణ, ఎన్. నాగేశ్వరరావు, కె. గణపతిరావుపాల్గొన్నారు.

కొత్తగూడెంలో రు.10 కోట్ల ఖర్చుతో ఉక్కు ఫ్యాక్టరీ

పరిశ్రమల మంత్రి వెంగళరావు వెల్లడి

భద్రాచలం, ఆగస్టు 9

ఖమ్మంజిల్లా కొత్తగూడెంలో రు. 10 కోట్ల ఖర్చుతో ఒక చిన్న ఉక్కు ఫ్యాక్టరీని, స్పాంజి ఇనుము ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం జరుగుతుందని నిన్న ఇక్కడ పరిశ్రమల మంత్రి శ్రీ జె. వెంగళరావు అన్నారు.

ఈ ఫ్యాక్టరీల ఏర్పాటుకు కేంద్రం అనుమతి లభించిందనీ, శంకుస్థాపన వచ్చే జనవరిలో జరుగుతుందని ఆయన అన్నారు.

ఆరు కొత్త బొగ్గు ఇన్‌క్లైన్స్‌ను బూర్గంపాడులోని రంగాపురంలో త్వరలోనే తెరువనున్నామని మంత్రి అన్నారు

గిరిజనులకు ఉద్యోగాల నిమిత్తం అటవీ ఉత్పత్తులపై ఆధారపడే పరిశ్రమలను జిల్లాలో ప్రారంభిస్తామని ఆయన అన్నారు.

పరిశ్రమలకు 10 శాతం ప్రభుత్వ సబ్సిడీ లభించేనిమిత్తం గ్రాఫైటు, ఇతర ఖనిజాలుగల భద్రాచలం డివిజన్ ప్రాంతాలను పారిశ్రామికంగా వెనుకబడ్డ ప్రాంతాలుగా ప్రకటిస్తామని మంత్రి అన్నారు.

బహిష్కరణ

(1 వ పేజీ తరువాయి)

ఆర్. యస్. యస్., జనసంఘం మతోన్మాదంతో యువతరాన్ని పాడు చేస్తున్నాయన్నారు. ప్రకటిత సోషలిజం, సెక్యులరిజం లక్ష్యాల సాధనకు ఆర్. యస్. యస్. జనసంఘ్‌లు ప్రమాదంగా తయారయ్యాయని కూడా అన్నారు.

ఈ మతతత్వ సంస్థల, పార్టీల ప్రధాన ఉద్దేశం సామాన్య ప్రజలలో చీలికలు తెచ్చి, వారిని పెట్టుబడిదారుల బానిసలుగా తయారు చేయటమేనని శ్రీ సదానంద్ పేర్కొన్నారు.

సమావేశానికి శ్రీ బి. ప్రతాపరెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు శ్రీ శ్రీనాథ్‌రెడ్డి (యూత్ సోషలిస్టు ఫోరం) బి. శ్రీనివాస్, వి. ప్రభాకర్ (నేషనల్ స్టూడెంట్స్‌యూనియన్) లు కూడ మాట్లాడుతూ ఆర్. యస్. యస్., తదితరమతసంస్థలను నిషేధించాలని డిమాండ్ చేశారు.

మతతత్వ వ్యతిరేక దిన కమిటీ కన్వీనర్ వందన సమర్పణ చేస్తూ, యిచ్చిన పిలుపునందుకుని క్లాసులను బహిష్కరించిన విద్యార్థులను అభినందించారు.

అంతకు ముందు విద్యార్థులు తమ కాలేజీలనుండి ప్రదర్శనగా నిజాం కాలేజీకి చేరుకున్నారు. కొంతమంది విద్యార్థులు వస్తూండగా ముంతాజ్ కాలేజీ యూనియన్ కార్యదర్శి శ్రీ జమీల్‌ను అబిడ్సు పోలీసుస్టేషన్ వద్ద అరెస్టుచేశారు. న్యూసైన్స్ కాలేజీ (అమీర్‌పేట) విద్యార్థి యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్‌రెడ్డి, మరో ముగ్గురిని కూడా అరెస్టు చేశారు.

కరుణానిధి తంగమణిల వాగ్వివాదం

అవిశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా

మద్రాసు, ఆగస్టు 9

అధికార పార్టీ డి. ఎం. కె. లో వైరుధ్యాలు త్వరితంగా పెరిగిపోతున్నాయని డి. ఎం. కె. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై జరుగుతున్న చర్చల్లో పాల్గొంటూ నేడు శాసనసభలో కమ్యూనిస్టు పక్షనాయకులు శ్రీ కె. టి. కె. తంగమణి ప్రసంగించారు.

డి. యం. కె. ప్రభుత్వంపై నేడు అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించబడింది.

అవిశ్వాస తీర్మానం ప్రతిపాదన జరిగిన వెంటనే ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి లేచి ఈ తీర్మానంపై వెంటనే చర్చ జరగాలన్నారు. 234 మంది గల సభలో డి. ఎం. కె. సభ్యులు 184 మంది వున్నారు.

శ్రీ తంగమణి ప్రసంగిస్తున్న సమయంలో ముఖ్యమంత్రి కరుణానిధి జోక్యం చేసుకొని ఈ తీర్మానంపై శ్రీ తంగమణి పార్టీలోనే ఏకాభిప్రాయంలేదని అన్నారు. దానిపై వెంటనే తంగమణి పై విధంగా అన్నారు.

కమ్యూనిస్టు పార్టీ మాదిరిగా డి. ఎం. కె. కూడా చీలిపోతుందని శ్రీ తంగమణి దూషిస్తున్నారేమోనని, ఆవిధంగా మాత్రం జరగదని శ్రీ కరుణానిధి అన్నారు.

డి. ఎం. కె. ద్రవిడ కళగమ్‌లో వచ్చిన చీలిక వల్లనే ఏర్పడిందని ఇకముందుకూడా ఏం జరుగనున్నదో ఎవరూ చెప్పలేరని శ్రీ తంగమణి అన్నారు

శాసన తీర్మానాన్ని ప్రతిపాదించిన డాక్టరు హెచ్. వి. హాండె తన 90 నిమిషాల ప్రసంగంలో డి. ఎం. కె. ప్రభుత్వాన్ని విమర్శించారు.

వినుకొండ తా॥లో పైర్లకు అగ్గితెగులు

వినుకొండ, ఆగస్టు 10

గుంటూరుజిల్లా, వినుకొండ తాలూకాలో సుమారు 30 వేల ఎకరాల పైరు, అగ్గి తెగులు తగిలి పండిపోతున్నది.

వ్యవసాయ శాఖ అధికారులు తెగులు నివారణకు ఇప్పటివరకూ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల రైతాంగం ఆందోళన పడుతున్నది (వి. వి.)

అమలాపురంలోరు.42వేల విలువైన ఎరువుల స్వాధీనం

ఇద్దరు వ్యాపారస్తుల అరెస్టు

అంబాజీపేట, ఆగస్టు 9

తూర్పుగోదావరిజిల్లా అమలాపురంలో నిఘాశాఖ అధికారులు నేడు యిద్దరు ఎరువుల వ్యాపారస్తులను అరెస్టు చేశారు వారినుండి రు. 42 వేల విలువగల ఎరువులనుస్వాధీనం చేసుకొన్నారు ఎరువులను బ్లాక్‌మార్కెట్‌లో అమ్ముతున్నందుకు వారిని అరెస్టు చేయటం జరిగింది.

సబ్‌యిన్‌స్పెక్టరు శ్రీ అచ్చిరాజు సహాయంతోనిఘాశాఖ ఇన్‌స్పెక్టర్లు శ్రీయుతులు జగ్గారావు, వామనమూర్తి ఈదాడి జరిపారు.

మధ్య ప్రదేశ్ స్పీకర్ రాజీనామా

భోపాల్, ఆగస్టు 10

మధ్యప్రదేశ్ శాసనసభ స్పీకర్ శ్రీ తెజ్‌లాల్ తెంబ్రే నేడు రాజీనామాను చేశారు.

శ్రీ పి సి. సేథీ మంత్రివర్గంలో చేరేందుకు వీలుగా రాజీనామా చేసినట్లు తెలుస్తున్నది

కృష్ణా తూర్పుడెల్టా కాల్వక్రింద లక్షా 36 వేల హెక్టార్లుబీడు

జిల్లాలో పర్యటన అనంతరం

దుర్భిక్ష పరిస్థితిపై హయగ్రీవాచారిప్రకటన

విజయవాడ, ఆగస్టు 9

కృష్ణా - తూర్పు డెల్టా కాలువ క్రింద అనావృష్టి ఫలితంగా లక్ష 36 వేల హెక్టార్ల భూమి బీడుగా వుండిపోయిందని ఆంధ్ర ప్రదేశ్ పంచాయితీరాజ్ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి తెలియజేశారు.

కృష్ణాజిల్లాలో అనావృష్టికి గురైన ప్రాంతాలలో రెండు రోజులపాటు పర్యటించి ఇక్కడికి వచ్చిన అనంతరం ఆయన పై విషయాన్ని తెలియజేశారు.

జిల్లాలోని మెట్ట ప్రాంతాల పరిస్థితి తీవ్రంగా వుందని అన్నారు.

రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు 3 సంవత్సరాలలోగా మంచినీటిని సరఫరా చేసే నిమిత్తం రు. 21 కోట్లతో ప్రభుత్వం బృహత్ పథకాన్ని రూపొందించిందని అన్నారు. ఈ పథకం అమలుకు కేంద్రం నుంచి నిధులు లభిస్తాయని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు.

జిల్లా పరిషత్తు సమావేశంలో

రాష్ట్రంలో అనావృష్టి పరిస్థితులను ఎదుర్కొనే నిమిత్తం శాశ్వత చర్యలను చేపట్టే విషయాన్ని గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని పంచాయితీరాజ్ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి నేడు బందరులో తెలియ జేశారు

కృష్ణా జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ పై విధంగా తెలియ జేశారు.

జిల్లా కలెక్టరు శ్రీ యస్. వి. గిరి సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో సహాయ కార్యక్రమాల నిమిత్తం రు. 87 లక్షలు ఖర్చుచేయటం జరిగిందని చెప్పారు.

జిల్లాకు అదనంగా ఆహార ధాన్యాలను కేటాయించనున్నట్లు చెప్పారు. త్వరలో మరిన్ని చౌక దుకాణాలను ప్రారంభించటం జరుగుతుందని అన్నారు

మంచినీటి సరఫరా నిమిత్తం 62బావులను త్రవ్వటం జరిగిందని, మరికొన్ని బావుల త్రవ్వకం త్వరలో ప్రారంభం కాగలదని అన్నారు.

లెవీ విధించటానికి యోచన

పంచాయతీరాజ్ సంస్థల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచే నిమిత్తం వ్యవసాయం, అటవీ, రెవిన్యూ పి. డబ్ల్యు. డి. వసూళ్ళపై లెవీని విధించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి తెలియ జేశారు.

బందరువద్ద ఒక వంతెనకు ఆయన నేడు ప్రారంభోత్సవం చేస్తూ పంచాయితీ రాజ్ సంస్థలను రద్దు చేసే ప్రయత్నాలు లేవని అన్నారు.

దేవాదాయ ధర్మాదాయ సంస్థల ఆధీనంలో 4½ లక్షల ఎకరాలు

హైద్రాబాద్, ఆగస్టు 10

రాష్ట్రంలోని దేవాదాయ, వక్ఫ్, విద్యా సంస్థల ఆధీనంలో దాదాపు 4½ లక్షల ఎకరాల భూమి ఉంది.

1972 భూగరిష్ఠ పరిమితి బిల్లునుండి పై భూములను మినహాయించారు.

పై భూములకుకూడా బిల్లును వర్తింపచేయాలని ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి డిమాండ్ చేస్తున్న విషయం పాఠకులకు తెలిసిందే.

ఆ సంస్థలకు ఆర్థికసాయం అవసరమైతే సంవత్సరానికి కొంత మొత్తం చొప్పున రాష్ట్ర ప్రభుత్వం వాటికి అందచేయవచ్చు.

దేవాదాయ, ధర్మాదాయ, వక్ఫ్‌సంస్థల క్రింద ఉన్న భూముల వివరాలు జిల్లాల వారిగా ఈ క్రింద ఇవ్వబడ్డాయి.

వాల్ థీమ్ చైనా పయనం

ఐ రా స, ఆగస్టు 10

చైనా, యుగోస్లావియాలలో అధికార పర్యటన జరిపేందుకు ఐ. రా. స. ప్రధాన కార్యదర్శి కర్ట్ వాల్‌థీమ్ నిన్నరాత్రి బయలు దేరి వెళ్ళారు.

మార్కెట్ ధరలు

విజయవాడ, ఆగస్టు 10

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు నేడు అందజేసిన 9-8-72 నాటి టోకు ధరలు (క్వింటాలునకు రూపాయలు ఒప్పులు తప్పులు మినహా).

ధాన్యం

	సెంబిడ్లు	అక్కుళ్ళు
విజయవాడ	98.00	80.00

బియ్యం

విజయవాడ	150.00	120.00

అపరాలు

	కందులు	మినుములు
విజయవాడ	145.00	230.00
రాజమండ్రి	188.00	210.00
	పెసలు	శనగలు
విజయవాడ	165.00	140.00
రాజమండ్రి	160.00	

వేరుశనగ

	కాయలు	పప్పు	నూనె
విజయవాడ			450.00
నంద్యాల	155.00	206.00	420.00

బెల్లం

	1వ రకం	2వ రకం	3వ రకం
అనకాపల్లి	210.00	190.00	178.50

దనియాలు

విజయవాడ	163.00

పసుపు

	కొమ్ములు	దుంపలు
దుగ్గిరాల	235.50	197.50
కడప		

మిర్చి

	1వ రకం	2వ రకం
గుంటూరు	300.00	280.00

ప్రత్తి

	ఫారం	లక్ష్మి
ఆదోని (ప్రత్తి)		
ఆదోని (దూది)		

చింతపండు

	1వ రకం, 2వ రకం
మదనపల్లి	

కొబ్బరికాయలు

(1000)	కొత్తవి,	పాతవి
విజయవాడ	420.00	470.00
రాజమండ్రి	300.00	360.00

	బంగారం	వెండి
విజయవాడ		

మాగాణి భూముల వర్గీకరణలో మార్పు

శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్యా కమిటీ సిఫార్సు

పండ్లతోటలను మెట్టభూములుగా పరిగణించరాదని సూచన

హైదరాబాదు, ఆగస్టు 9

రెండు పంటలు పండే మాగాణి భూమికి ఒక పంట పండే మాగాణి భూమికి మధ్య వ్యత్యాసం చూపవలసిన అవసరం లేదని, పండ్లతోటలను మెట్టభూములుగా పరిగణించడం సహేతుకం కాదని శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్యా అధ్యక్షతన గల వ్యవసాయ ఆదాయాల పరిశీలన సంఘం సిఫార్సు చేసింది.

ఈ కమిటీ తన నివేదికను నేడు ముఖ్యమంత్రికి సమర్పించింది. ఈ కమిటీని 1971 ఆగస్టులో రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.

సెటిల్మెంటు సమయంలో తక్కువ తరముల క్రింద నమోదు చేయబడ్డ భూములు, ప్రస్తుతం ఆధునిక వ్యవసాయ పద్ధతులపై సాగుచేస్తున్నందువల్ల, వీటిని ఎక్కువ తరముల భూములుగానే పరిగణించ వచ్చని ఈ కమిటీ సిఫార్సు చేసింది.

గతంలో అనంతరామన్ కమిటీ, ఎం. టి. రాజు కమిటి చేసిన సూచనలను ఈ కమిటీ పరిశీలించింది. ఎం. టి. రాజు కమిటీ నివేదికను ప్రస్తుత కమిటీ తన అధ్యయనానికి ప్రాతిపదికగా తీసుకున్నది.

యం. టి. రాజు కమిటీ నివేదికలో పేర్కొనబడిన 6 రకాల మాగాణి భూములలో మొదటి రెండు రకాలను ఒకే విధమైన భూములుగా పరిగణించి మొత్తం భూములను 5 రకాలుగానే విభజించి చూడాలని ఈ కమిటీ సూచించింది.

మెట్ట భూములకు సంబంధించి యం. టి. రాజు కమిటి సూచించినట్లుగా 5 రకాల భూములను మార్చవలసిన అవసరం లేదని శ్రీ వెంకటసుబ్బయ్యా కమిటీ అభిప్రాయపడింది. కొబ్బరి, నారింజ తదితర పండ్లతోటలపై ఆదాయం, ఒక పంటపండే మాగాణి భూములపై ఆదాయం కంటే ఎక్కువగా వస్తున్నందువల్ల, పండ్లతోటలను మెట్ట భూములుగా వర్గీకరించటం సహేతుకం కాదని, ఈ అంశాన్ని తిరిగి పరిశీలించవలసిన అవసరం వుందని ఈ కమిటీ తన నివేదికలో పేర్కొన్నది.

అదేవిధంగా లంక, పాడుగాయభూములు రిజిస్ట్రేషన్ లెక్కల ప్రకారం మెట్టభూములయినప్పటికీ, అవి మంచి ఫలసాయం ఇవ్వగల భూములైనందువల్ల వీటిని తగు మాగాణి భూములుగానే పరిగణించ వలసి వుందని ఈ కమిటీ భావించి ఈ భూములను "సి" "డి" రకం మాగాణి భూముల క్రింద ఈ కమిటీ చేర్చింది.

రెండు పంటలు పండే మాగాణి భూమిగా నమోదు చేయబడిన భూమి విస్తీర్ణం, ఇరిగేషన్ సౌకర్యం వున్న రెండు మాగాణి పంటలు పండే భూమితో పోల్చినపుడు చాలా తక్కువగా వుందని కమిటీ అభిప్రాయపడింది. ఒక పంట రెండు పంటలు పండే మాగాణి భూముల మధ్య దామాషా పద్ధతి లేకపోయినట్లయితే భూ పరిమితి విధింపుకు అనుసరించే సూత్రాలకు సంబంధించి ఒక పంట, రెండుపంటలు పండే మాగాణిభూముల ఆదాయాన్ని అంచనావేయటం కష్టమవుతుందని ఈ కమిటీ తెలిపింది.

మొదటి పంట తరుణంలో మామూలు పంట పండే భూమిలో, రెండవ పంట సమయంలో అదే పంట ఒకటి రెండు బస్తాలు తక్కువగా పండుతుంది. ముంపుకు గురయ్యే భూములలో మొదటి పంట తరుణంలో తగిన ఫలసాయం రాదు. కాని రెండవ పంట సమయంలో డ్రయినేజీ సరిగా వుండే మామూలు పంట పండుతుందని కమిటి తెలిపింది.

మొదటి పంటకు వసూలు చేసే సీటి తీరువాలో సగాన్ని రెండవ పంటకు వసూలు చేయటం రెవిన్యూ శాఖ పద్ధతి. మొదటి పంట, రెండవ పంట మధ్య ఫలసాయంలో ప్రకృతి వైపరీత్యాలకు మార్పులకు వీలుగా ఫలసాయం ప్రాతిపదికపై రెండు పంటలు పండే ఒక ఎకరం మాగాణిభూమి ఒక పంటపండే 1½ ఎకరం మాగాణిభూమికి సమానంగా పరిగణించ వచ్చునని కమిటి అభిప్రాయ పడింది.

రెండు సంవత్సరాల కొకసారి, సంవత్సరం మార్చి సంవత్సరంగాని రెండవపంట వేసే మాగాణిభూమి అయితే ఒకపంటపండే 1¼ ఎకరం మాగాణి భూమికి సమానంగా పరిగణించాలని కమిటి సిఫార్సు చేసింది.

మంచి డ్రయినేజి సౌకర్యాలుగల భూములను ఉపయోగించుకుంటూ రొటేషన్ పద్ధతి ద్వారా రెండవపంట వేయటానికి వీలున్న ఒక పంటపండే మాగాణిభూమితో పోల్చినప్పుడు, ఇరిగేషన్ వనరుల క్రింద రెండు పంటలకు హామీవుండే మాగాణీ భూమి తక్కువ లాభదాయకమని కమిటీ భావించింది.

ఒక పంట పండే మాగాణి భూమిలో పంటలవారీగా రెండవ పంట సాగుకు వీలున్నప్పుడు, డ్రయినేజికార్యక్రమం వున్నప్పుడు వాణిజ్య పంట వేయవచ్చు గనుక రెండవ పంట ద్వారా మామూలు పంట కంటే రెండు నుంచి మూడు రెట్ల వరకు ఎక్కువ ఆదాయం వస్తుంది. అందువల్ల రెండుపంటలు పండే మాగాణి భూమికి, ఒక పంట పండే మాగాణి భూమికి మధ్య వ్యత్యాసం చూపవలసిన అవసరం లేదని శ్రీ వెంకటసుబ్బయ్యా కమిటీ సిఫార్సు చేసింది.

2 సంవత్సరాల ఇంటర్ మీడియట్‌కు పాఠ్య గ్రంథాలు

అకాడమీ ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 9

రెండు సంవత్సరాల ఇంటర్ మీడియట్ కోర్సుకు పాఠ్య పుస్తకాలను ఎన్నిక జేసేందుకుగాను, తెలుగు నాటక, నవలల వ్రాత ప్రతులను పంపవలసిందిగా తెలుగు అకాడమీ వారు కోరుతున్నారు.

ఒకరుగాని, కొంత మందిగాని గ్రంథకర్తలు కలసి రచించిన గ్రంథాలను ఎన్నిక జేసిన పక్షంలో ఒక్కొక్క దానికి రు. 5 వేలు బహుమతియివ్వబడుతుంది.

ఎన్నిక జేసిన ఈ గ్రంథాలను ఇంటర్ మీడియట్ కోర్సుకు టెక్స్టుపుస్తకాలుగాను, నాన్‌డిటైల్డుగాను నిర్ణయించుతారు.

ఈ పోటీ వివరాలను, నిబంధనలను డైరెక్టర్, తెలుగు అకాడమీ, హైదరాబాదు నుండి పొందవచ్చును.

నిత్యజీవితావసర వస్తువుల పంపిణీ: కేంద్రం పరిశీలన

న్యూఢిల్లీ, ఆగస్టు 9

ఆహార ధాన్యాలు మాత్రమేగాకుండా, నిత్య జీవితావసర వస్తువులైన ఖాద్య తైలాలు, పంచదార, పప్పు ధాన్యాలు, కాయధాన్యాలు, వస్త్రాలు కూడా సక్రమమైన ధరలకు పంపిణీ చేసేందుకు అవసరమైన ప్రభుత్వ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని, కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నది.

అత్యవసర పరిస్థితుల్లో చేసే తాత్కాలిక ఏర్పాటు గాకుండా, దీర్ఘకాల ఏర్పాట్లుగా వుండాలని ప్రభుత్వ అభిమతంగా వుంది.

ఈ ప్రతిపాదన అమలువల్ల కలిగే అడ్డంకులను ప్రణాళికా సంఘం, ఆర్థిక మంత్రిత్వశాఖ పరిశీలించాల్సి వుంది.

కొరతవున్న కొన్ని నిత్య జీవితావసర వస్తువుల పంపిణీ అనేది తీవ్రంగా ఎదుర్కొంటున్న సమస్య. ఆహార ధాన్యాల పంపిణీ అట్టే ఇబ్బంది లేకపోయినా, ఉత్పత్తి తక్కువగా వున్న పంచదార, ఖాద్య తైలాలు, పప్పుధాన్యాలు తదితర వినిమయ సరకుల పంపిణీ కష్టసాధ్యంగా భావించుతున్నారు.

రేపు లోక్‌సభలో ఆహార పరిస్థితిపై జరిగే చర్చలో ప్రభుత్వం ఈ ప్రతిపాదన వెల్లడించవచ్చు.

వి. యల్. డబ్ల్యుల నిరాహారదీక్షలు

కృష్ణాజిల్లా సంఘం నిర్ణయం

కంకిపాడు, ఆగస్టు 9

తమ కోర్కెల సాధనకు యీనెల 11వ తేదీనుండి రాష్ట్ర సంఘం తలపెట్టిన నిరాహారదీక్షలలో పాల్గొనాలని కృష్ణాజిల్లా వి. యల్. డబ్ల్యు. ల అసోసియేషన్ నిర్ణయించింది.

జిల్లా సంఘం విజయవాడలో ఆగస్టు 6న సమావేశమయి తీసుకొన్న కొన్ని నిర్ణయాలను జిల్లాసంఘ అధ్యక్షులు పి. సుబ్బారావు పత్రిక ప్రకటనలో తెలియచేశారు.

జిల్లాలోని 17 పంచాయితీ సమితులలో పనిచేస్తున్న ప్రాథమిక సభ్యులందరు జిల్లా సంఘానికి సహాయ సహకారాలు అందించాలని శ్రీ సుబ్బారావు కోరారు.

హిందూపురం కాలేజి టీచర్ల సమ్మె విరమణ

హిందూపురం, ఆగస్టు 9

తమకు రావలసిన 4 మాసముల వేతనాలకొరకు పదిరోజులపాటు జరిగిన సమ్మెను స్థానిక ప్రైవేట్ కాలేజి టీచర్లు ఈనెల 1వ తేదీన విరమించారు.

వేతనాల బకాయిల చెల్లింపుపై మేనేజ్‌మెంట్, టీచర్ల ప్రతినిధుల మధ్య జరిగిన ఒప్పందం ఫలితంగానే సమ్మె విరమించబడింది.

కాలేజి టీచర్ల సమ్మె కాలంలో స్థానిక ప్రజలు, విద్యార్థులు, స్టేట్‌బ్యాంక్ సిబ్బంది యూనియన్‌సభ్యులు తోడ్పాటునిచ్చిసమ్మెను బలపరిచారు.

కాలేజీ వ్యవహారాలు సక్రమంగా లేనందువల్ల కాలేజిని వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేశారు.

4వ పంచవర్ష ప్రణాళికలో గృహ అవసరాలు

మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 9

నాల్గవ పంచవర్ష ప్రణాళికాంతానికి మొత్తం దేశంలో 2.8 కోట్ల గృహాలు అవసరమవుతాయని, ఆ తరువాత ప్రతి సంవత్సరానికి 10 లక్షల ఇళ్ళు అవసరం వుంటుందని నేడు రాజ్యసభలో గృహనిర్మాణశాఖ స్టేట్‌మంత్రి శ్రీ డి. పి. ఛటోపాధ్యాయ తెలియచేశారు.

పట్టణ అభివృద్ధి, గృహ నిర్మాణ విధానాలను జాతీయ స్థాయిలో రూపొందించే విషయాన్ని ప్రణాళికా సంఘ సారథ్య సంఘం పరిశీలిస్తున్నదని ఆయన తెలిపారు.

క్విట్ ఇండియా ఉద్యమ అమర వీరులకు లోక్‌సభ శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, ఆగస్టు 9

క్విట్ ఇండియా ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమర వీరులకు నేడు లోక్‌సభ శ్రద్ధాంజలి ఘటించింది.

ప్రశ్నోత్తరాలకు ముందు శ్రీమధుదండవతే లేచి, 1942 ఆగస్టు 9న క్విట్ ఇండియా ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన అమర వీరులకు సభ శ్రద్ధాంజలి ఘటించాలని కోరారు.

తర్వాత సభ్యులందరూలేచి నిలబడి రెండు నిముషాలపాటు మౌనం వహించారు.

ప్రపంచ చదరంగ పోటీలు

12వ గేమ్ డ్రా

రెకెజవిక్, ఆగస్టు 9

బోరిస్ స్పాస్కీ, బాబీ ఫిషర్‌ల మధ్య ప్రపంచ ఛాంపియన్‌షిప్ కోసం జరుగుతున్న చెస్ పోటీల్లో 12వ గేమ్ నేటిరాత్రి డ్రా అయింది. తన 55వ ఎత్తులో స్పాస్కీ ఆట డ్రా చేశారు.

ప్రజలు ఉత్సాహంతో చేసిన అల్లరికి ఫిషర్ మండిపడ్డా, ఆట డ్రా అయినట్టు వెంటనే అంగీకరించారు.

ప్రస్తుతం స్కోరు 7-5కు చేరుకుంది. ఫిషర్‌కు రెండు పాయింట్లు ఎక్కువ వచ్చాయి.

వీరిద్దరూ ముందు త్వర త్వరగా ఎత్తులు వేసిఆడారు. ఆ తర్వాత ఆట మందగించింది. స్పాస్కీ తన విషయంలో రక్షణగా మంత్రిని ముందుకుతోసి 55వ ఎత్తు వేయడంతో ఫిషర్ డ్రాను ఆమోదిస్తూ చేయందించారు. స్పాస్కీ ఆ చేతిని నొక్కారు. దాంతో 12వ గేం ముగిసింది.

ఆటనుచూస్తున్న ప్రేక్షకులు సహజంగానే ఆనందోత్సాహాల ఆర్భాటంతో కొంచెం గొడవ చేయడం ప్రారంభించారు. దానిపై ఫిషర్ ఒకసారి ఫిర్యాదు చేశారు. ఒకదశలో ఫిషర్ తనకు ప్రేక్షకులు కనపడకుండా ఉండటానికి కుర్చీని ఆటవైపు వేసుకొని ప్రేక్షకుల వైపు వీపు పెట్టి కూర్చున్నాడు.

రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 10

హరిజనులపై అఘాయిత్యాలు జరుపుతున్న వారిపై కఠినచర్యలు తీసుకోవలసిందిగా కేంద్రం రాష్ట్రాలను ఆదేశించింది.

హోం వ్యవహారాల మంత్రి శ్రీ రామ్ నివాస్ మీర్ధా నేడు రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో పై విషయం తెలిపారు.

అనేక రాష్ట్రాల్లో హరిజనులపై జరుగుతున్న అక్రమాలు, దౌర్జన్యాలపట్ల పెక్కుమంది సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రధాని శ్రీమతి గాంధి సూచనల మేరకు హోంశాఖ కార్యదర్శి ఇటీవల అనేక రాష్ట్రాల్లో పర్యటించి మేజిస్ట్రేట్, జిల్లా జడ్జి, పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ వగైరా అధికారులతో చర్చలు జరిపారని మంత్రి శ్రీ మీర్ధా తెలిపారు. హరిజనులపై అఘాయిత్యాలు జరుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవలసిన అవసరాన్ని గూర్చి చర్చల సందర్భంగా ఆయన ఆ అధికారులకు నొక్కి చెప్పారు.

ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవాలు

కమ్యూనిస్టు పార్టీ శాఖలకు శ్రీ రాజేశ్వరరావు సూచనలు

న్యూఢిల్లీ, ఆగస్టు 10

ఆగస్టు 15న భారతజాతి జరుపుకునే స్వాతంత్ర్య రజతోత్సవాల్లో పాల్గొనవలసిందిగానూ, ఆ రోజున పార్టీ కార్యాలయాలపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించవలసిందిగానూ పార్టీశాఖలకు విజ్ఞప్తి చేస్తూ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజేశ్వరరావు నేడొక పత్రికా ప్రకటన చేశారు.

ఆ ప్రకటనలో ఇంకా ఇలా వుంది:

ఆగస్టు 15న భారత స్వాతంత్ర్య 25వ వార్షికోత్సవం జరుగుతున్నది. ఇది మన జాతికి గర్వించదగిన దినం.

ఈ స్వాతంత్ర్య రజతోత్సవాలను సంవత్సరం పొడవునా నిర్వహించేందుకుగాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ కార్యక్రమాలను రూపొందించాయి. ఈ రజతోత్సవాల సందర్భంగా పార్టీ శాఖలన్నీ కూడా తమ కార్యక్రమాలను రూపొందించుకోవాలి.

ఆగస్టు 15 ఉదయం అన్ని పార్టీ కార్యాలయాలపైనా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలి. కమ్యూనిస్టు ఎం. పి. లు, ఎం. ఎల్. ఎ. లు ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొనవచ్చు.

పార్టీశాఖలన్నీ ఆగస్టు 15న ప్రత్యేకంగా సభలు, సమావేశాలు, ప్రదర్శనలు జరిపి స్వాతంత్ర్యపోరాటంగూర్చి, స్వాతంత్ర్యానంతరం సాధించిన ఫలితాల గూర్చి విశ్లేషణపూర్వకంగా తెలియచెప్పాలి.

స్వాతంత్ర్య పోరాటంలో భారత కమ్యూనిస్టుపార్టీ పాత్రగూర్చి, స్వాతంత్ర్యానంతరం ప్రజాస్వామిక పురోగతి కోసం మన పార్టీ చేసిన పోరాటాల గూర్చి సమగ్రంగా తెలియచెప్పాలి.

ఆగస్టు 15 నాటికి మనపార్టీ రూపొందించిన ప్రత్యామ్నాయకార్యక్రమాలపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

కాంగ్రెస్ అవలంబిస్తున్న పెట్టుబడిదారీ పంథాలోని సహజసిద్ధమైనపరిమితుల గూర్చి, వైరుధ్యాల గూర్చి సభల్లో, సమావేశాల్లో స్పష్టంగా తెలియపరచాలి.

పాలకపార్టీలోని వామపక్ష, ప్రజాతంత్ర శక్తులతోసహా మొత్తం వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యతా నినాదానికి ప్రాధాన్యత యివ్వాలి.

ఆందోళన

భూసంస్కరణలు, గుత్తపెట్టుబడిదార్ల విద్రోహం, అధిక ధరలు, ద్రవ్యోల్బణం, అనావృష్టి, కరువు పరిస్థితులు, నిరుద్యోగ సమస్య తీవ్రత, వగైరా సమస్యలు మన ఆందోళనలో ముఖ్యమైన అంశాలుగా వుండాలి.

ఆగస్టు 15న జరిగే సభలు, సమావేశాలు సందర్భంగా న్యూఏజ్ ప్రత్యేక సంచిక తదితర పార్టీ పత్రికల్లో వచ్చిన వ్యాసాలను, వివరాలను కామ్రేడ్సు తమ ఉపన్యాసాలకు ఉపయోగించు కోవాలి.

రజతోత్సవాల సంవత్సరంలో భారత కమ్యూనిస్టుపార్టీ ప్రత్యేక కరపత్రాలను, పుస్తకాలను ప్రచురించబోతున్నది.

వీటిని ప్రాంతీయ భాషల్లోకి అనువదించాలి.

ప్రత్యామ్నాయ ఏర్పాటు ప్రతిపాదనలు

కేరళ మంత్రివర్గ ఆమోదం

తిరువనంతపురం, ఆగస్టు 9

కేరళలో మూసివేయబడిన ప్రైవేట్ కాలేజీలకు చెందిన విద్యార్థులు తమ విద్యాభ్యాసాన్ని కొనసాగించేందుకు చేయబడిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు సంబంధించిన ప్రతిపాదనలను రాష్ట్ర మంత్రివర్గం నేడు ఆమోదించింది.

గత సోమవారం ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్, వైస్ ఛాన్స్‌లర్లతో జరిపిన సమావేశంలో యీ ప్రతిపాదనలను రూపొందించారు. మూడు ప్రభుత్వ కళాశాలలను ప్రారంభించాలని, ప్రభుత్వ కళాశాలల్లో షిఫ్టు పద్ధతిని ప్రవేశపెట్టాలని నిర్ణయించటం జరిగింది.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లను అమలు పరిచేందుకుగాను కేరళ యూనివర్సిటీ పరీక్షల కంట్రోలర్ శ్రీ సి. సి. దేవర్‌ను ప్రత్యేక ఆఫీసర్‌గా నియమించాలని మంత్రివర్గం నిర్ణయించింది.

మంత్రివర్గ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ పత్రికల వారితో మాట్లాడుతూ, ఆగస్టు 27 లోగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను పూర్తిచేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

దాదాపు 16 వేల మంది విద్యార్థులు తమ విద్యాభ్యాసాన్ని కొనసాగించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయవలసి వుందని శ్రీ అచ్యుతమీనన్ తెలిపారు.

అదనంగా పనిచేసేందుకు ప్రభుత్వ కాలేజీల టీచర్ల సంసిద్ధత

ప్రభుత్వ కళాశాలల్లో ప్రవేశపెట్టనున్న షిఫ్టుపద్ధతిలో అదనపు వేతనం తీసుకోకుండా ఉచితంగా పనిచేసేందుకు సంసిద్ధతను వ్యక్తంచేస్తూ కేరళ ప్రభుత్వ కాలేజీటీచర్ల అసోసియేషన్ రాష్ట్ర విద్యామంత్రి మహమ్మద్ కోయాకు ఒక మెమోరాండం సమర్పించింది.

ప్రయివేట్ కాలేజీల నాన్ టీచింగ్ స్టాఫ్ ఆందోళన

హైదరాబాద్, ఆగస్టు 8

ప్రయివేటు, అనుబంధ కళాశాలల నాన్ టీచింగ్ ఉద్యోగుల నిరాహార దీక్షలు నాల్గో రోజు కొనసాగుతున్నాయి.

ఈ రోజు శ్రీయుతులు ఎస్. డి. శర్మ, డి. బాలకృష్ణయ్య, మహమ్మద్ మహమూద్, మహ్మమద్ అయూబ్, రామారావు, ఎ. డి. శంకర్లు నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

తమ ఆందోళనా కార్యక్రమంలో రెండో దశగా ఉద్యోగులు సామూహిక సెలవు పెట్టగలరని కార్యాచరణ సమితి కార్యదర్శి శ్రీ [illegible] తెలిపారు.

భారత ప్రభుత్వ "ఏకపక్ష సత్ప్రవర్తన"పై శ్రీ హిరేన్ విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 8

అంతర్జాతీయ వ్యవహారాల్లో, దౌత్య సంబంధాలరంగంలో "ఏకపక్షసత్ప్రవర్తన" ఎల్లప్పుడూ అనుసరణీయం కాదని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ హిరేన్ ముఖర్జీ నేడు లోక్‌సభలో అన్నారు.

దౌత్య సంబంధాల బిల్లుపై చర్చలో పాల్గొంటూ ఆయన పై విధంగా అన్నారు.

మన చర్యలు సరియైనవైతే ఇతరులు చేసే అవమానాలను మనం సహించరాదని ఆయన హెచ్చరించారు.

1965, 1971 యుద్ధసందర్భాలలో ఇస్లామాబాద్‌లో భారత దౌత్యాధికారులపట్ల అక్కడి అధికారులు అసభ్యంగా ప్రవర్తించిన సంఘటనలను ప్రస్తావిస్తూ శ్రీ హిరేన్ ముఖర్జీ పై విధంగా అన్నారు.

భారత విదేశాంగ మంత్రిత్వశాఖ ఆత్మగౌరవాన్ని రక్షించుకునేపద్ధతిలో ప్రవర్తించాలని హెచ్చరించారు.

ఢాకాలో గత సంవత్సరమే భారత దౌత్యాధికారుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన అమెరికా దౌత్యాధికారులకు, ఇతర దేశ దౌత్యాధికారులతో సమానంగా సౌకర్యాలు ఎందుకు కలిగించాలి?

వారం వారం మీద "అమెరికన్ రిపోర్టర్"లో రాసేదేమిటో మాకు తెలపవలెనంటూ అమెరికా రాయబారిని పిలిపించి అడిగే గుండెలు మన ప్రభుత్వానికి లేనట్లున్నది అని ఆయన అన్నారు.

యుద్ధ నేరస్తులుగా ఇండియాలో చిక్కిన జనరల్ నియాజీకి లొంగుబాటు తర్వాత అంత గొప్ప గౌరవం ఇవ్వడమెందుకని ఆయన ప్రశ్నించారు.

లారీ ప్రమాదంలో ఇరువురు మృతి

వరంగల్ జిల్లాలో

మానుకోట, ఆగస్టు 10

వరంగల్‌జిల్లా మానుకోట సమీపంలో ఈనెల 6వ తేదీ రాత్రి లారీ బోల్తాపడి ఇరువురు వ్యక్తులు మరణించారు.

సోవియట్ తోడ్పాటుతోనే బంగ్లాదేశ్ విముక్తి

న్యూఢిల్లీ గోష్ఠిలో రక్షణ మంత్రి జగ్జీవన్‌రామ్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఆగస్టు 10

బంగ్లాదేశ్ విముక్తితో భారత్-సోవియట్ మైత్రి ఒప్పందం గణనీయమైనపాత్ర వహించిందని రక్షణ మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ నిన్న యిక్కడ అభిభాషించారు.

మైత్రి ఒప్పంద వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన గోష్ఠికి శ్రీ జగ్జీవన్‌రామ్ ప్రారంభోత్సవం చేశారు.

ఆయన ఇంకా యిలా అన్నారు:

"సోవియట్ యూనియన్ అందచేసిన నైతిక సహకారం, ప్రోత్సాహంతో భారతదేశం బంగ్లాదేశ్‌ను విముక్తి చేసింది. ఈ మైత్రి ఒప్పందం సృష్టించిన వాతావరణంవల్ల యిది సాధ్యమైంది.

ఈ ఒప్పందం భారత్, సోవియట్‌లలోనే గాక యావత్ప్రపంచంలో శాంతికి, ప్రగతికి దోహదం చేయగలదు.

భారతదేశం కొన్ని సూత్రాలకు కట్టుబడి వుంటుంది. సర్వవిధాలా వాటిని రక్షించుకొంటుంది. భారతదేశం ఏ దేశంమీదా దురాక్రమణ జరపలేదు. ఇతరుల భూభాగాలను ఆక్రమించాలన్న దుర్బుద్ధి లేదు. మామూలు పరిస్థితి ఏర్పరచి, ఆ తర్వాత బంగ్లాదేశ్ నుండి భారత సైన్యాలు ఉపసంహరించుకొన్నాయి. దురాక్రమణ ఉద్దేశ్యాలు భారతదేశానికి లేవని చెప్పడానికి యిదే ప్రత్యక్ష నిదర్శనం. భారతదేశం స్వాతంత్ర్య పోరాటం జరిపింది. ఏ దేశంలోనైనా ప్రజలు జరిపే విముక్తి పోరాటాలకు భారతదేశం సాయం చేయడానికి సర్వదా సిద్ధంగానుంది.

సామ్రాజ్యవాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజలను విముక్తి చేయాలన్న ఒకే రకమైన సిద్ధాంతం, ఉమ్మడి కోర్కెల ఫలితమే మైత్రి ఒప్పందం. పేద ప్రజలను దోచుకుతింటున్న పెట్టుబడిదారీ, వలసవాద, సామ్రాజ్యవాద శక్తులకు వ్యతిరేకంగా భారత ప్రజలు ఐక్య పోరాటం జరపాలి."

బోల్డిరేవ్

న్యూఢిల్లీలోని సోవియట్ కాన్సలేట్ అధిపతి వి. కె. బోల్డిరేవ్ ప్రసంగిస్తూ ఈ ఒప్పందం కాలపరీక్షకు నిలబడిందనీ భారత-సోవియట్ దేశాలు శాంతి, అభ్యుదయం, స్నేహ పంథాలో కలిసి పయనిస్తున్నాయని అన్నారు.

చంద్రశేఖర్ యాదవ్

ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రశేఖర్ యాదవ్ ప్రసంగిస్తూ ఉభయ దేశాలమధ్య స్నేహ సహకారసంబంధాలు యింకా పటిష్ఠం కావాలని ఆశిస్తున్నానని అన్నారు.

ఈ గోష్ఠిలో కమ్యూనిస్టు నాయకులు భూపేశ్‌గుప్త ప్రసంగించారు.

ఇస్కాస్ అధ్యక్షులు శ్రీ కె. పి. ఎస్. మీనన్ గోష్ఠికి అధ్యక్షత వహించారు.

తిరువనంతపురంలో

తిరువనంతపురం, ఆగస్టు 9

భారత స్వాతంత్ర్య రజతోత్సవాలు, మైత్రి ఒప్పందం వార్షికోత్సవాలు నేడిక్కడ ప్రారంభం అయినాయి.

కేరళ ఇస్కాస్ ఆధ్వర్యాన జరిగే యీ ఉత్సవాలు వారంరోజులపాటు జరుగుతాయి. ఉత్సవాలను హోంమంత్రి కరుణాకరన్ ప్రారంభోత్సవం చేశారు. పబ్లిక్ వర్క్సు మంత్రి దివాకరన్ అధ్యక్షత వహించారు.

విజయవాడలో పికెటింగ్

వ పేజీ తరువాయి)

తహశీల్‌దార్ కార్యాలయం ముందు 50 మంది నిరాహారదీక్షను ప్రారంభించారు.

రెండు రోజులపాటు జరిగే యీనిరాహార దీక్షలో వివిధ ట్రేడ్‌యూనియన్లకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులకు తమ సంఘీభావాన్ని ప్రకటిస్తూ పట్టణంలోని అన్ని ట్రేడ్‌యూనియన్లకు చెందిన ప్రతినిధులు నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

ప్రదర్శన

పికెటింగ్‌లో పాల్గొనే కార్యకర్తలు పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యాలయం నుండి ప్రదర్శనగా తాలూకాకార్యాలయానికి చేరుకున్నారు.

కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు, ట్రేడ్ యూనియన్లు, మహిళా సంఘం, యువజన, విద్యార్థి సంఘాల ప్రతినిధులు అరుణ పతాకాలు ధరించి నినాదాలు చేసుకుంటూ జరిపిన ప్రదర్శన ఏలూరు రోడ్, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, బీసెంట్ రోడ్‌ల మీదుగా తాలూకా కార్యాలయానికి చేరింది.

ప్రదర్శనకు జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బాల భాస్కరరావు, పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు, జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు యం. శ్రీహరి, దోనేపూడి దత్తు, కారుమూరి దేవసుందరరావు, మెట్ల వీరయ్య, పట్టణ కమ్యూనిస్టు సమితి నాయకులు ఉప్పలపాటి రామచంద్రరాజు, పెల్లంకి సుబ్బారావు, మస్తాన్, పాండురంగారావు, కార్మిక నాయకులు శ్రీ ఉదయభాస్కరరావులు నాయకత్వం వహించారు.

బహిరంగసభ

ప్రదర్శనకుముందుగా పట్టణకమ్యూనిస్టు పార్టీ కార్యాలయం ముందు జరిగిన సభకు పట్టణ కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ ఉప్పలపాటి రామచంద్రరాజు అధ్యక్షత వహించారు.

సభలో శ్రీ దాసరి నాగభూషణరావు ప్రసంగిస్తూ కమ్యూనిస్టుపార్టీ దీర్ఘకాలంగా జరుపుతున్న పోరాట ఫలితంగానే భూ గరిష్ఠ పరిమితి బిల్లు వచ్చిందన్నారు. బిల్లులో హర్షించదగిన కొన్ని అంశాలు వున్నప్పటికీ లొసుగులు కూడ వున్నాయి.

సెలెక్టు కమిటీ ప్రస్తుతం బిల్లును పరిశీలిస్తున్నందున దానిపై ప్రభావం కలిగించి లొసుగులను తొలగించేందుకై ప్రస్తుత ఆందోళనను విజయవంతంచేయాలని కోరారు.

శ్రీ బాలభాస్కరరావు ప్రసంగిస్తూ దివాంధులైన మార్క్సిస్టుపార్టీ నాయకులు అనుసరిస్తున్న వైఖరిని తీవ్రంగా విమర్శించారు.

పేద రైతాంగానికి తోడ్పాటునిస్తున్న కార్మికవర్గాన్ని అభినందించారు.

శ్రీ రామచంద్రరాజు ప్రసంగిస్తూ ఆగస్టు 15న ప్రదర్శనను విజయవంతంచేయాలని కోరారు.

శ్రీ పెల్లంకి సుబ్బారావు పికెటింగ్, నిరాహారదీక్షలో పాల్గొనే వారికి సూచనలు చేశారు.

సైనికాధికారుల చర్చలు

(1 వ పేజీ తరువాయి)

పూర్‌నుంచి హెలికాప్టర్‌లో సుచేత్‌ఘర్ చేరుకున్నారు. ఆయన వెంట మరో సైనికాధికారి కూడా ఉన్నారు.

చర్చలు జరుగుతున్న ప్రాంతమంతటా గట్టి భద్రతాచర్యలు తీసుకున్నారు. విలేకరులను ఆ ప్రాంతానికి రానివ్వలేదు. ఎ. ఐ. ఆర్. విలేకరిని మాత్రం అనుమతించారు.

సినిమా ప్రకటనలు
తప్పక చూడండి!

రవిశంకర్ పిక్చర్స్‌వారి
మేనకోడలు

లాల్ పత్తర్
(ఈస్ట్‌మన్ కలర్)
* రాజకుమార్ * హేమమాలిని
* వినోద్‌మెహ్రా * రాఖీ
మ్యూజిక్: శంకర్ జైకిషన్

జెమినీ వారి
మంచిరోజులు వచ్చాయి

రేపే విడుదల!
మ్యాట్నీతో ప్రారంభం!
ఈ దిగువ కేంద్రములలో
విజయవాడ - వినోదా పిక్చర్‌ప్యాలెస్
గుంటూరు - లిబర్టి థియేటర్
తెనాలి - రాజ్యం పిక్చర్ ప్యాలెస్
భీమవరం - సత్యనారాయణ టాకీస్
తణుకు - రాయల్ టాకీస్
రాజమండ్రి - అప్సరా థియేటర్
కాకినాడ - పద్మనాభ టాకీస్
విశాఖపట్నం - రాజేశ్వరి కళామందిర్
15-8-72 నుండి ఉదయం ఆటతో ప్రారంభం!
ఒంగోలు - శ్రీరామ్ పిక్చర్ ప్యాలెస్

విద్యోదయ ఫిలింస్...
మా ఇంటి జ్యోతి
సంగీతం: K. V. మహదేవన్, రాజేష్
దర్శకత్వం: భీమ్‌సింగ్

విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: సి. రాఘవాచారి.
ముద్రణ: స్వతంత్ర ఆర్ట్‌ప్రింటర్స్ విజయవాడ-4 R. No. 1138/57

యువతరం ఆశయాలకు ప్రజానీకం ప్రశంసలు!!

50 రోజు

విజయవాడ - శ్రీ లక్ష్మీటాకీస్
గుంటూరు - శ్రీ సరస్వతి పిక్చర్‌ప్యాలెస్
విశాఖపట్టణం - శ్రీ సరస్వతి పిక్చర్‌ప్యాలెస్
రాజమండ్రి - శ్రీ స్వామి టాకీస్
కాకినాడ - శ్రీ వెంకటేశ్వర టాకీస్
నెల్లూరు - న్యూటాకీ పిక్చర్‌ప్యాలెస్
తెనాలి - శ్రీ సత్యనారాయణ టాకీస్
ఏలూరు - శ్రీ గోపాలకృష్ణ టాకీస్
మచిలీపట్నం - కృష్ణకిషోర్ టాకీస్
భీమవరం - సత్యకృష్ణప్యాలెస్

గుడివాడ - శరత్ టాకీస్
అమలాపురం - వెంకటేశ్వర టాకీస్
చీరాల - భవానీ థియేటర్
తణుకు - పద్మశ్రీ పిక్చర్‌ప్యాలెస్
కర్నూలు - వెరైటీ టాకీస్
తిరుపతి - రాంరాజ్ టాకీస్
హైదరాబాద్ - ప్రభాత్ టాకీస్
సికింద్రాబాద్ - అలంకార్ టాకీస్
వరంగల్ - దుర్గాకళామందిర్
విజయనగరం - మినర్వా టాకీస్

మానవుడు దానవుడు

ఇది
ఉషఃశ్రీ
వారి చిత్రం!

కథ-స్క్రీన్‌ప్లే-నిర్మాత: పి. చిన్నపరెడ్డి M.Sc.,

దర్శకత్వం: పి. చంద్రశేఖరరెడ్డి B.A.,

మాటలు: మోదుకూరి జాన్సన్ B.A., B.L.; పాటలు: డా॥ సి. నారె, దాశరథి, ఉషఃశ్రీ; సంగీతం: అశ్వద్ధామ; ఛాయ: సుఖదేవ్; కూర్పు: వి. అంకిరెడ్డి
కళ: వి. సూరన్న B.A.; సోల్ డిస్ట్రిబ్యూటర్సు: అనిల్ ప్రభాస్ ఎంటర్ ప్రైసెస్; నవయుగ విడుదల

VEEKAY

B.A., B.Com. తరగతులకు సీట్లు లభించును.

కావలసినవారు ప్రిన్సిపాల్, వీరేశలింగం థియసిక్ కాలేజి, రాజమండ్రి-2. వారికి రు. 2/- మనియార్డరు చేసి, సెల్ఫ్ ఎడ్రస్సు కవర్‌కి బిళ్ళలు అంటించి, అప్లికేషన కోసం దరఖాస్తు పంపవలెను.

మేడూరి సత్యనారాయణ, కరస్పాండెంటు.

వీరేశలింగం థియసిక్ కాలేజి, రాజమండ్రి-2

కాలేజీల సమస్యపై కేంద్రం స్వయంగా నిర్ణయం తీసుకోబోదు

శ్రీ కోయా ప్రకటన

తిరువనంతపురం, ఆగస్టు, 8

ప్రైవేటు కళాశాలల సమస్యపై రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించకుండా కేంద్రం ఎలాంటి నిర్ణయం చేయబోదని కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ మహమ్మద్ కోయా నేడిక్కడ తెలియజేశారు.

ప్రైవేటు కళాశాలల యజమానుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని గురించి ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీకి స్పష్టంగా తెలుసునని, అందుచేత కేంద్రం తన నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వంపై రుద్దే ప్రశ్నే లేదని పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన అన్నారు.

తనను కలుసుకొనవలసిందిగా ప్రయివేటు కళాశాల యజమానులు రాష్ట్ర గవర్నర్ ద్వారా వర్తమానం పంపి ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ "రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించారని" మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీ నంబూద్రిపాద్ చెప్పిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఇందులో అక్రమమేమీ లేదని అన్నారు.

ప్రత్యామ్నాయ విద్యా సౌకర్యాలను ఏర్పాటు చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ఆర్థిక సహాయాన్ని కోరగలదని ఆయన అన్నారు.

కొట్టాయం, త్రిచూర్, కోజికోడ్‌లలో కొత్తగా ప్రారంభించనున్న ప్రభుత్వ కళాశాలల్లో షిఫ్ట్ పద్ధతిని ప్రవేశ పెట్టటం జరుగుతుందని అన్నారు.

మూసి వేయబడిన ప్రైవేటు కళాశాలల సిబ్బందిలోని కొంత మందిని కొత్త కాలేజీలలో చేర్చుకొనడం జరుగుతుందని అన్నారు.

ప్రైవేటు కళాశాలల యజమానులపై చర్యలు

కేరళ కాంగ్రెస్ నాయకత్వాన గల విద్యార్థి విభాగం, పాఠశాలలను బలవంతంగా మూసి వేయించటానికి చేపట్టిన కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తున్న ప్రయివేటు కళాశాలల యజమానులపై తీవ్రమైన చర్యలు తీసుకొనే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ప్రభుత్వ ప్రతినిధి నేడిక్కడ తెలియజేశారు.

కేరళలో మొత్తం 10,830 పాఠశాలలు వున్నాయి. వాటిలో 4076 ప్రభుత్వం: తక్కిన పాఠశాలలను ప్రైవేటు యాజమాన్యాలు నడుపుతున్నాయి.

ప్రభుత్వం, ప్రైవేటు యజమానులు పరిష్కరించుకోవలసిందే

ప్రైవేటు కళాశాలల సమస్యను రాష్ట్ర ప్రభుత్వం, ప్రైవేటు కళాశాలల యజమానులు పరిష్కరించుకోవలసిందేనని రాష్ట్ర కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ విశ్వనాథన్ నేడిక్కడ తెలియచేశారు.

ఆగస్టు 10వ తేదీన ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ- ప్రైవేటు కళాశాలల యజమానుల మధ్య జరుగనున్న చర్చలను గురించి విలేకరులు ప్రశ్నించగా, పై స్థాయి నిర్ణయాలు రాష్ట్ర ప్రభుత్వంపై రుద్దబడతాయని అనుకోవటం పొరపాటని అన్నారు.

ఈ చర్చలపై మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీ నంబూద్రిపాద్ చేసిన వ్యాఖ్యను ప్రస్తావిస్తూ ప్రధానమంత్రి ఇంటర్వ్యూలను మంజూరు చేయటాన్ని క్రమబద్ధం చేసే నిబంధనలు రాజ్యాంగంలో లేవని అన్నారు.

పాత్రికేయులకు పి. సి. సేథీ ఆహ్వానం

న్యూఢిల్లీ, ఆగస్టు 8

మధ్యప్రదేశ్ సాధించిన అభివృద్ధిని స్వయంగా తెలుసుకొనే నిమిత్తం రాష్ట్రంలో పర్యటించవలసిందిగా దేశంలోని వివిధ వార్తా సంస్థలు, వార్తా పత్రికలలో పని చేస్తున్న పాత్రికేయులను రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ పి. సి. సేథీ నేడు ఆహ్వానించారు.

ఢిల్లీ సబ్-ఎడిటర్ల గిల్డు సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని చారిత్రక, సాంస్కృతిక కేంద్రాలను, అభివృద్ధి ప్రాజెక్టులను సందర్శించటానికి పాత్రికేయులకు వీలైనన్ని సౌకర్యాలు కల్పించటం జరుగుతుందని అన్నారు. తమ రాష్ట్రంలో వున్న అనేక ప్రభుత్వరంగ పరిశ్రమలు దేశ ఆర్థికాభివృద్ధికి నిర్విరామంగా పని చేస్తున్నాయని అన్నారు.

రాష్ట్రంలో సస్య విప్లవాన్ని గురించి ఆయన మాట్లాడుతూ మధ్యప్రదేశ్ ఆహార ధాన్యాల విషయంలో స్వయం సమృద్ధిని సాధించటమేకాక, గత సంవత్సరం 6 లక్షల టన్నుల గోధుమలను, 5 లక్షల టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేసిందని అన్నారు.

బంగ్లా ప్రభుత్వంచే భీమా వ్యాపారం స్వాధీనం

ఢాకా, ఆగస్టు 8

జీవితభీమా, సాధారణభీమా వ్యాపారాన్ని దేశాధ్యక్షుని ఉత్తర్వు ద్వారా బంగ్లాదేశ్ ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నదని బంగ్లాదేశ్ వాణిజ్య మంత్రి శ్రీ యం. ఆర్. సిద్దికి నేడిక్కడ ప్రకటించారు. ఈ ఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తాయి.

విదేశీ సాధారణ భీమా కంపెనీలు మినహా, విదేశీ కంపెనీలతో సహా అన్ని భీమా కంపెనీలకు ఈ ఉత్తర్వు వర్తిస్తుందని ఆయన తెలియ చేశారు.

రేడియో

శనివారం ఆగస్టు 12
శక 1894 ∴ శ్రావణ 21

విజయవాడ

357.1 మీ. (840 కిలో సై.)

ఉదయం: 5-55 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు: 6-02 అం. వా: 6-04 భక్తిరంజని: 6-40 సూక్తి ముక్తావళి: 6-45 పొలంపనులు. 6-55 ప్రబోధగేయాలు: 7-02 అం. వా: 7-04 కార్యక్రమవిశేషాలు: 7-05 తె. వా: 7-15 సంగీత శిక్షణ ప్రబోధ గేయం: 7-30 పాలవెల్లి: 8-00 హిం. వా: 8-10 అం. వా: 8-20 వీణ: 9-00 హిం. వా: 9-02 అం. వా: 9-04 సమాప్తి

మధ్యాహ్నం: 11-45 చిత్రతరంగిణి: 12-00 వీణ: 12-30 తె. వా: 12-40 కార్మికుల కార్యక్రమం: 1-10 పసిడి పంటలు: 1-20 చిత్రతరంగిణి: 1-30 హై. వలె: 1-59 వాతావరణ సూచన: 2-00 అం. వా: 2-10 చిత్రతరంగిణి: 2-30 సమాప్తి.

సాయంత్రం: 5-30 హై వలె: 5-55 స్థానిక ప్రకటనలు: 6-00 అం. వా: 6-05 ప్రాం. వా: 6-15 సంప్రదాయ సంగీతం: 6-25 వ్యవసాయదారులకు: 6-30 కల్పలత: 6-55 కబుర్లు: 7-02 అం. వా: 7-04 కార్యక్రమ విశేషాలు: 7-05 తె. వా: 7-15 పంటసీమలు: 7-45 వార్తావాహిని: 8-00 యువభారతి 8-45 హిం. వా: 9-00 అం. వా: 9-15 హై. వలె: 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము 11-00 హిం. వా: 11-02 అం. వా: 11-04 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-(ఎ)

405.4 మీ. (740 కిలో సై.)

ఉదయం: 6-00 వందేమాతరం: 6-02 అం. వా: 6-04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ: 6-10 భక్తిరంజని: 6-40 సూక్తి ముక్తావళి: 6-45 వాద్యగోష్ఠి: 6-55 పాడిపంట: 7-02 అం. వా: 7-04 కార్యక్రమ వివరణ: 7-05 తె. వా: 7-15 శ్యామశాస్త్రి కీర్తనలు: 7-45 చిత్రసీమ: 8-00 హిం వా: 8-10 అం. వా: 8-20 వి. వలె 9-00 ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం: 12-30 తె. వా: 12-40 కార్మికుల కార్యక్రమం: 1-10 వాద్య సంగీతం: 1-30 జయలక్ష్మి సంతానం: 1-59 వాతావరణ సూచన: 2-00 అం. వా: 2-10 చిత్రసీమ: 2-30 బాలానందం: ప్రసార సమాప్తి

సాయంత్రం: 5-30 లలిత సంగీతం: 5-55 ప్రసార విశేషాలు: 6-00 అం. వా: 6-05 ప్రాం. వా: 6-15 ఉ. వా: 6-25 వ్యవసాయదారులకు: 6-30 గ్రామలక్ష్మి: 7-00 అనగ. అనగ. కథానిక: 7-05 తె. వా: 7-15 ఇల్లూ వాకిలి 7-30 లలిత సంగీతం: 7-45 వార్తా వాహిని: 8-00 మీరు కోరిన పాటలు 8-30 ఆంగ్లమున: 8-45 వాద్యబృందం 8-45 హిం. వా: (కడప మాత్రమే): 9-00 అం. వా: 9-15 ఇల్లుకట్టి చూడు - నాటిక: 9-30 అఖిలభారత సంగీతం: 11-00 హి. వా: 11-02 అం వా: 11-04 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-(బి)

217.4 మీ. (1380 కిలో సై.)

ఉదయం: 6-30 వందేమాతరం: 6-40 ఈశ్వర అల్లా తేరేనాం: 7-00 హిం. వా: 7-02 కార్యక్రమావళి: 7-05 లలిత సంగీతం: 7-20 [illegible] 7-30 ఫిల్మిగానె. 7-50 విశ్వ విద్యాలయాలకు 2-10 హిం. వా: 2-20 ఫిల్మిగానే: 2-30 విద్యార్థులకు 8-10 చిత్రసీమ: 8-40 పాశ్చాత్య సంగీతం: 8-50 ఉ. వా: 9-00 క్లారినెట్: 9-30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 2-00 శాస్త్రీయ సంగీత్ కన్నడ కార్యక్రమం: 3-00 హిం. వా: 3-02 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 కర్ణాటక సంగీతం: 6-10 సంక్షిప్త శబ్ద చిత్రం: 7-00 హిం వా: 7-02 సంక్షిప్త శబ్ద చిత్రం: 7-05 ఆంగ్లం: 7-35 సాహిత్య పరిచయం: 7-50 వారం వారం: 8-00 హిం వా: 8-02 కార్యక్రమ విశేషాలు: 8-05 క్లారినెట్: 8-15 రేడియో న్యూస్‌రీల్: 8-25 ప్రాదేశిక సంగీత్: 8-45 హిం. వా: 9-00 నైరంగ్: 9-15 ఉ వా: 9-30 క్లారినెట్: 9-45 నైరంగ్: 10-30 ప్రసార సమాప్తి.

3 వ వారం
మహిజా ఫిలిమ్స్ సమర్పించు దేవర్ ఫిలిమ్స్
ప్రాణస్నేహితుడు
ఈస్ట్‌మన్ కలర్
అన్నపూర్ణా రిలీజ్.
దర్శకత్వం: ఎమ్.ఎ.తిరుముగం
సంగీతం: కె.వి.మహదేవన్, పామర్తి
ANNAPURNA



విశాలాంధ్ర

1972 ఆగస్టు 11 శుక్రవారం

ధరలను అదుపు జేయలేని "గరీబీ హటావో"

ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని, ఇతర నిత్య జీవితావసర సరకుల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఉత్పత్తిదారునికి, వినిమయదారునికి మధ్య గల దళారులను తొలగించనిదే దేశంలో ధరలస్థిరీకరణ సాధ్యం కాదని కమ్యూనిస్టుపార్టీ, తదితర వామపక్షాలు చెప్పిన విషయం యథార్థమని నేడు ఖచ్చితంగా రుజువు అవుతూంది.

పంటల రోజులలో ధరలను పడగొట్టి రైతు వద్ద నుండి కమీషన్ వ్యాపారస్థులు, చట్టా వ్యాపారులు చౌకగా సరకు కాజేసి, నిల్వ చేసి ఆ తరువాత ధరలను విపరీతంగా పెంచి వేయడం అనునిత్యం అందరి కళ్ళ ఎదురుగా జరుగుతున్న విషయమే. ఇట్టి నిల్వ వ్యాపారస్థులకు, అధిక లాభార్జనపరులకు లక్షలు, కోట్ల సహాయలు బ్యాంకు ఋణాలు లభ్యమౌతున్న విషయమూ అందరికీ తెలిసిందే.

దేశంలో నేడు చలామణిలో ఉన్న వందల కోట్ల రూపాయల గుప్త ధనం కూడా ఈ నిల్వ వ్యాపారానికి తోడ్పడుతున్న విషయం రహస్యం కాదు.

దేశంలో ఆహార ధాన్యాలు, తదితర నిత్యజీవితావసర సరకుల ఉత్పత్తి పెరిగిన మేరకైనా ధరలు తగ్గకపోవడానికి పెట్టుబడిదారీ ఆర్థికశాస్త్ర పండితులు, అధికారంలో కూచున్న వారు ఎన్ని సిద్ధాంతాలు ఎన్ని సాకులు చెప్పినా, ఈ కఠోర సత్యాలను కాదనలేరు.

ఆహార ధాన్యాలు, పంచదార, ఖాద్యతైలాలు, కాయ ధాన్యాలు మున్నగు నిత్యజీవితావసర వస్తువుల ఉత్పత్తి తగ్గిపోయినందున ధరలు ఈ విధంగా పెరిగిపోయినవని ఎవరూ చెప్పలేరు. చెప్పడం లేదుకూడా. ఈ సరకుల కృత్రిమకొరత, బ్లాక్ మార్కెట్ నేడు ధరల పెరుగుదలకు ప్రధాన కారణమన్న విషయం ప్రభుత్వం కూడా కాదనలేకపోతూంది.

ఉదాహరణకు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చావన్, కేంద్ర ఆహార మంత్రి శ్రీ షిండే తదితరులు ప్రభుత్వ ఆహార సంస్థ వద్ద 90 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు నిల్వ ఉన్నాయని వెల్లడించారు. ఇంత పెద్ద ప్రమాణంలో ఆహార ధాన్యాలు నిల్వ ఉన్నప్పుడు, దేశంలో ధరలు పెరగవలసిన అవసరం లేదు. ఆహార ధాన్యాల ధరలను అదుపులో పెట్టడానికి ఆ సరకును మార్కెట్‌లోకి ప్రభుత్వం ఎందుకు విడుదల చేయదన్నదే ప్రశ్న.

ఆర్థిక మంత్రి శ్రీ చావన్ రాజ్యసభ చర్చకు సమాధానం యిస్తూ అధిక ధరలను అరికట్టడానికి పెద్ద ఎత్తున ప్రభుత్వ పంపిణీ కార్యక్రమం ప్రారంభిస్తామని అన్నారు. ఆలస్యంగానయినా పంపిణీ వ్యవస్థలో ప్రభుత్వం పెద్దయెత్తున ప్రవేశించాలని శ్రీ చావన్‌కు కలిగిన ఈ జ్ఞానోదయానికి హర్షించవలసిందే. అయితే ఆహార ధాన్యాల వలెనే పంచదార, వస్త్రాలు, కాయధాన్యాలు, నూనెలు మొదలైన సరకులు ప్రభుత్వ వ్యాపార సంస్థల ఆధీనంలో ఉన్నాయా? లేవు. ఇవి గుత్త వ్యాపారస్థ చేతుల్లో ఉన్నాయి. అందుచే యీ నిత్యజీవితావసర సరకుల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోనిదే పంపిణీ కార్యక్రమాన్ని తాము ప్రారంభిస్తున్నామని శ్రీ చావన్ చెప్పినంతమాత్రాన ఒరిగేది ఏమీ లేదు.

దేశంలో మౌలిక ఆర్థిక సామాజిక మార్పులకై ముందంజవేస్తున్న ప్రజలపై, ప్రజా ఉద్యమాలపై దేశంలోని గుత్త పెట్టుబడిదారీ భూస్వామ్య వర్గాలు చేస్తున్న ఎదురుదాడిలో భాగమే నేడు ఆకాశాన్నంటుతున్న విధంగా ఈ ధరల పెరుగుదల; ఇదే దీని వెనుకగల అంతర్యం. ప్రజలకు, ప్రభుత్వానికి స్వార్థపర వర్గాలు విసిరిన ఈ సవాలును ఎదుర్కోవడానికి ఉన్న మార్గం ఒకటే.

ఆహార ధాన్యాలు, పంచదార, వస్త్రాలు, ఖాద్యతైలాలు, కాయధాన్యాలు మొదలయిన నిత్యజీవితావసర సరకుల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలి. ఇట్టి మౌలికమయిన చర్యలు తీసుకోకుండా పైపై ఉపశమన కార్యక్రమాలద్వారా ధరలను అదుపు చేయడం అసాధ్యం.

దేశంలో నేడు ఏర్పడిన అనావృష్టి పరిస్థితులను అవకాశంగా తీసుకొని ఈ దళారీలు, అధిక లాభార్జనపరులు మరింతగా ధరలను పెంచే ప్రమాదం ఉంది.

ధరలను అదుపుజేయకుండా "గరీబీ హటావో" నినాదం యివ్వడంకంటే హాస్యాస్పద విషయం వేరే ఉండదు. కేవలం నినాదాలతోనే ప్రజలు మోసపోయే రోజులు గతించాయన్న విషయం ప్రభుత్వం గుర్తించడం మంచిది.

ఇంటర్‌మీడియట్ కోర్సుల్లో ప్రవేశానికి అర్హతలు

హైదరాబాద్, ఆగస్టు 9

రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాలు నిర్వహించిన ఎస్. ఎస్. ఎల్. సి. లేదా హెచ్. ఎస్. సి, లేదా పాత 11 వ తరగతి, లేదా మెట్రిక్యులేషన్ పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులను 1972-73 విద్యా సంవత్సరం నుండి యింటర్ మీడియెట్ కోర్సు మొదటి సంవత్సరంలోనే చేర్చుకోవాలని ఇంటర్ మీడియెట్ విద్యాబోర్డు నిర్ణయించింది.

1972-73 విద్యా సంవత్సరం నుండి ఇంటర్‌మీడియట్ కోర్సులో చేర్చుకోబడే విద్యార్థులకు ఇంటర్‌మీడియట్ మొదటి సంవత్సరం ముగిసిన అనంతరం పబ్లిక్ పరీక్షలను నిర్వహించాలని 1971 డిసెంబరు 21 వ తేదీన జరిగిన బోర్డు సమావేశం ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే.

నిజాం వ్యతిరేక పోరాటంలో

మరట్వాడా ప్రాంత ప్రజల వీరోచిత పాత్ర

స్వాతంత్ర్య రజతోత్సవాల సందర్భంగా హైదరాబాదు సంస్థానంలో నిజాం వ్యతిరేక ప్రజా పోరాటంలో మరట్వాడా ప్రాంత ప్రజల పాత్రను వివరిస్తున్న శ్రీ చౌదరీ వ్యాసాన్ని యిస్తున్నాం. [సం॥]

భారత స్వాతంత్ర్య రజతోత్సవాల సందర్భంగా, స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న వివిధ శక్తుల పాత్ర గురించి అంచనా వేయడం సముచితం. ముఖ్యంగా స్వాతంత్ర్య పోరాటం ఆఖరు దశలో - అంటే పోరాటం తీవ్రతర మవుతున్న దశలో సంస్థానాల ప్రజలు పోరాటంలో అత్యంత ప్రాముఖ్యమైన పాత్ర నిర్వర్తించారనడం నిస్సందేహం.

విస్తీర్ణం, భౌగోళిక పరిస్థితులు, ప్రత్యేక స్వరూపం వగైరా కారణాలదృష్ట్యా, అన్ని సంస్థానాలకంటె హైదరాబాద్ సంస్థానానికి స్వాతంత్ర్య పోరాట చరిత్రలో కీలకమైన ప్రాముఖ్యత పొందింది. హైదరాబాద్ సంస్థానమంటే సామ్రాజ్యవాద, ఫ్యూడల్ వర్గాల కుట్రలకు కేంద్రం. హైదరాబాద్ సంస్థాన ప్రజలు, మరీ ముఖ్యంగా వీరోచిత తెలంగాణా ప్రజలు ఆ కుట్రలను ధ్వంసం చేసి సంపూర్ణస్వాతంత్ర్యాన్ని సాధించడంలో ప్రముఖ పాత్ర నిర్వహించారు.

స్వాతంత్ర్యపోరాటంలోని ప్రముఖ ఘట్టాలకు ప్రాముఖ్యత యిస్తూ సంవత్సరంపాటు భారత స్వాతంత్ర్య రజతోత్సవాలు నిర్వహించేందుకు కేంద్రప్రభుత్వం ఒక కార్యక్రమాన్ని ప్రకటించింది. ఆ ప్రకటనలో, ఫలానా పోరాటం గుర్చి ఫలానా నెలలో దేశవ్యాపితంగా ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు. అయితే ఈఉత్సవాల జాబితాలో సంస్థానాల ప్రజలు చేసిన పోరాటాల ప్రస్తావనేలేదు. తెలంగాణా, పున్నప్రా, వయలార్, జునాగఢ్ పోరాటాల ప్రస్తావన మచ్చుకి కూడా లేదు

ఇదంతా యాదృచ్ఛికంగా జరిగిందీ కాదు; నిరంకుశ అధికారుల చర్యల వల్ల జరిగిందీ కాదు.

జాతీయ నాయకత్వం మొట్ట మొదటినుంచి "బ్రిటిష్ ఇండియా"కు "ఇండియన్ ఇండియా"కు మధ్య వ్యత్యాసాన్ని సృష్టిస్తూనే వచ్చింది. సంస్థానాధీశులపట్ల కొందరు అవ్యాజ అనురాగం ప్రదర్శించారు. వారిని "ఆత్మ బంధువుల"గానే పరిగణించారు విస్తృత ప్రాతిపదిక గల జాతీయ లక్ష్యాల సాధన కార్యక్రమాల్లో సంస్థానాధీశులు కలిసి వచ్చేందుకు వత్తిడి తేవడమే సంస్థానాల్లో జరిగిన పోరాటాల లక్ష్యమని మరికొందరు భావించారు.

సామ్రాజ్యవాదుల బంట్లు

సంస్థానాధీశులను సామ్రాజ్య శక్తుల బంట్లుగానూ, భారత దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు సంస్థానాలను విదేశ శక్తులు టైంబాంబులుగా వినియోగించుకుంటారన్న విషయాన్ని చాలా తక్కువమంది మాత్రమే గ్రహించారు. వాస్తవానికి, భారత స్వాతంత్ర్య పోరాటాన్ని విచ్ఛిన్నం చేసేందుకు సంస్థానాలు, మతతత్వమూ అన్నవిరెండు బ్రిటిష్‌సామ్రాజ్యవాదులచేతిలో ప్రధాన ఆయుధాలు పనిచేశాయి. 1935చట్టం ప్రవేశపెట్టడం ఇందుకు నిదర్శనం. ప్రజాతంత్ర మార్పుకు ఆ చట్టం అవరోధంగా ఏర్పడింది. సంస్థానాధీశులకు విశేష ప్రాముఖ్యం ఇచ్చింది. ఇంతకంటె హేయమైన మౌంట్‌బాటెన్ పథకాన్ని కూడా ఇందుకు నిదర్శనంగా పరిగణించవచ్చు.

శ్రీ చంద్రగుప్త చౌదరి

బ్రిటిష్ సామ్రాజ్యవాదులు యిక్కడనుంచి వైదొలగిన తర్వాత తమ భవితవ్యాన్ని నిర్ణయించుకునే హక్కును యీ పథకం సంస్థానాధీశులకు ప్రసాదించింది. నిజానికి మౌంట్‌బాటెన్ పథకమూ, "ఆజాద్ కాశ్మీర్" అన్న నినాదమూ - మౌంట్‌బాటెన్ పథకం కుట్ర ఫలితంగా పుట్టినవే. ఈ కుట్ర ఆఖరుకు పరాజయం పాలైందంటే, హైదరాబాద్ సంస్థాన ప్రజలదే ఆ ఘనత. అంటే వారు ప్రదర్శించిన దీర్ఘదృష్టి, త్యాగం, లక్ష్యదృష్టి, ధైర్యం వగైరా లక్షణాలదే ఆఘనత. మన జాతీయ నాయకత్వం ఆఖరుకు సాధించింది. ఏమిటి అంటే మార్పుకు, ఐక్యతకు దోహదం చేయని 1947 ఒప్పందం. హైదరాబాద్ ఇండియన్ యూనియన్ మధ్య ఏదో కొద్దిపాటి అంటీ అంటని సంబంధాలు వుండాలని ఆ ఒప్పందం పేర్కొన్నది. అయితే ఒక్క సంవత్సరం గడుస్తూనే నిజాం ఆ సంబంధాలని కూడా తోసి రాజన్నాడు.

హైదరాబాద్‌సంస్థానం ఇండియన్‌యూనియన్‌లో విలీనం కాకుండా వుండినట్లయితే జరిగే విపత్తు ఏమిటో కాశ్మీర్ అనుభవాన్ని బట్టి తేలిగ్గానే గ్రహించవచ్చు. తమ శక్తులు కూడగట్టుకొని, జాతీయ నాయకత్వం ప్రతిపాదించిన రాజీ ధోరణి గల, ఊగిసలాట ధోరణిగల ప్రతిపాదనలను బ్రద్దలు చేసిన హైదరాబాద్ సంస్థాన ప్రజలకు జే జే లు. భారతదేశం గుండెలో పుట్టనున్న గాయాన్ని ఆ ప్రజలు ముందు జాగ్రత్తతో నివారించారు. భారతదేశ ఐక్యత, ఆదర్శం, సెక్యులర్ ప్రతిష్ఠ పెంపొందే విధంగా వారు పని చేశారు. భాషా ప్రాతిపదికపై రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ జరగడానికి తోడ్పడే విధంగా వారు పని చేశారు. తర్వాత ఆ ప్రజలు, తెలంగాణాలో తిష్టవేసి ఉన్న ఫ్యూడల్ వ్యవస్థపై పోరాటం ప్రారంభించారు.

వైతాళిక గీతం

వారు మహా సాహసంతో, కృత నిశ్చయంతో ఫ్యూడల్ వ్యవస్థపై జరిపినపోరాటం నూతన సామాజిక, రాజకీయ పరిణామాలకు వైతాళిక గీతం పాడింది. ఆ వైతాళిక గీతం యిప్పటికీ ప్రతిధ్వనిస్తోంది.

నిజాంకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాపితంగా జరిగిన పోరాటంలో భాగంగానే కమ్యూనిస్టుపార్టీ కూడా గర్వించదగిన చరిత్రాత్మకమైన పోరాటం నడిపింది.

స్వేచ్ఛా వాతావరణంలో, నినాదాలు, సభలు, ఉపన్యాసాలు, సమ్మెలు, ఘెరావోలుకాక స్వాతంత్ర్యం, పత్రికా స్వాతంత్ర్యం అన్నిస్థాయిల్లోనూ ఎన్నికలు - వగైరా స్వేచ్ఛాయుత వాతావరణంలో పెరిగిన ప్రస్తుత తరం - అప్పటి సంస్థానాధీశుల పాలక వ్యవస్థను వూహించాలన్నా కష్టమే. హైదరాబాద్ సంస్థానాధీశులు పైన చెప్పిన అన్ని స్వేచ్ఛలను, హక్కులను పూర్తిగా నిషేధించారు ఎలాంటి పౌరహక్కులూలేవు; రాజకీయాలంటే విద్రోహ చర్యలతో సమానమే.

రాజకీయ సంఘాల నిర్మాణాన్ని ఏమాత్రం అనుమతించలేదు. గ్రంథాలయాలను, పాఠశాలలను సైతం రాజకీయ కేంద్రాలుగా పరిగణించి వాటిపై కన్నెర్ర చేసేవారు. ఏలాంటి స్వేచ్ఛా లేక ఊపిరాడని వాతావరణ మది;

ప్రారంభ దశలో హైదరాబాద్ ప్రజల కార్యక్రమాల్లోని రాజకీయస్వభావంస్పష్టంగా కనబడేదికాదు. ఆ కార్యక్రమాల్లో సాంస్కృతిక స్వభావం మాత్రమే కనబడింది.

ఇలాంటి పరిస్థితిలో అత్యంత ప్రాముఖ్యంగల సంస్థగా ఆంధ్ర మహాసభ మొట్టమొదట ఆవిర్భవించింది. 1930 ప్రాంతాల్లో ఉవ్వెత్తున లేచిన జాతీయోద్యమంతో ఉత్తేజం పొందిన ప్రజలు మరాట్వాడాలో కూడా ఏదో ఒక సంస్థను ఏర్పాటు చేసుకోవలసిన అవసరాన్ని గుర్తించారు. ఫలితంగా కీ. శే. వాగ్మేర్‌గారి మార్గదర్శకత్వంక్రింద "మహారాష్ట్ర పరిషత్" అనే సంస్థను ఏర్పాటు చేశారు. ఆ సంస్థప్రథమసమావేశం1936లో పార్టుద్‌వద్ద జరిగింది. 1938లో లాతూర్‌వద్ద రెండవ సమావేశం జరిగింది. అయితే ప్రభుత్వ జోక్యానికి నిరసనగా తర్వాత ఆసంస్థను రద్దుచేశారు.

ప్రజాబాహుళ్యంలో రాజకీయచైతన్యాన్ని ఉద్దీపింపచేసేందుకు సంస్థ సాయపడాలిఅన్న అవగాహన వారికుండేది. ప్రజా స్వామ్యం కోసం, ప్రజలకు అధికారంకోసం పోరాటం నిర్వహించడమే ఆ సంస్థ లక్ష్యం.

అదే సమయంలో ఆ సంస్థ మతతత్వ సంస్థగా వుండకూడదన్న అవగాహనకూడా ఆ యువజనులకువుండేది. ముస్లింపాలనకు వ్యతిరేకంగా కాక, నిరంకుశ రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా అది పోరాడవలసివుంది. తమ లక్ష్యాల సాధనకోసం ప్రజాబాహుళ్యాన్ని సమీకరించాలి. కాబట్టి గడులకు పరిమితమైన రాజకీయాలకూ, ఉదారవాద రాజ్యాంగతత్వానికి విభిన్నమైనదృక్పథంతో ఆ సంస్థ ఏర్పాటు అయింది

తర్వాత కొంతకాలానికి యిదే లక్ష్యాలతో కర్నాటక సమితికూడా ఏర్పాటయింది.

ఇదే సమయంలో విస్పష్టమైన రాజకీయ లక్ష్యంతో కార్యక్రమంతో రాష్ట్ర వ్యాపిత సంస్థనొక దానిని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి.

స్టేట్ కాంగ్రెసు

1938 లో హైదరాబాద్‌లో ప్రజా సదస్సు జరిగిన సందర్భంలో అలాంటి సంస్థనొక

(మిగతా 7 వ పేజీలో)

"గ్రామ రికార్డులను స్వీకరించ వద్దు"

రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘం తీర్మానం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఆగస్టు 9

స్థానికాధికారులు గ్రామోద్యోగులనుండి స్వాధీనపర్చుకొన్న గ్రామ రికార్డులను రాష్ట్ర సంఘం ఆదేశం యిచ్చువరకు తిరిగి తీసుకొనవలదని రాష్ట్ర వ్యాప్తంగా గ్రామోద్యోగుల నందరిని ఆదేశిస్తూ ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగుల సంఘం కార్యవర్గం నేడొక తీర్మానంచేసింది.

గ్రామోద్యోగుల కార్యవర్గం విజయవాడలో నేడు సమావేశమయింది.

గ్రామోద్యోగులను ప్రభుత్వం అవమానపరచే వైఖరిని వహిస్తున్నదని, స్థానికాధికారులు నిరంకుశ వైఖరిని అవలంబిస్తున్నారని కార్యవర్గం తన తీర్మానంలో పేర్కొన్నది.

గ్రామోద్యోగులకు జరిమానాలు, జైలు శిక్షలు విధించే అపరాధంగల క్లాజును భూగరిష్ట పరిమితి బిల్లునుండి ఉపసంహరించాలని కార్యవర్గం కోరింది.

భూసంస్కరణల లెక్కల తయారీ సందర్భంలో స్థానికాధికారులు న్యాయవిరుద్ధ చర్యలు అవలంబించారని, వాటిపై సమగ్ర విచారణ జరిపించాలని కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరింది.

మాచర్ల శవాలు

సమాచారం లభించలేదని పోలీసు సూపరింటెండెంటు వెల్లడి

గుంటూరు, ఆగస్టు 9

బొంబాయి హోటల్ గదిలో ఆగస్టు 3 వ తేదీన ఆత్మహత్య చేసుకున్న శ్రీ కె. యస్. రావ్ ఆయన కుటుంబ సభ్యులను గురించి మాచర్ల, దానిచుట్టుపట్ల ప్రాంతాలలో ఎలాంటి సమాచారం లభించలేదని గుంటూరు పోలీసు సూపరింటెండెంటు నేడిక్కడ తెలియజేశారు.

హోటల్ రికార్డులో శ్రీ రావ్ కుటుంబం మాచర్లకు చెందినట్లు వున్న విషయం పాఠకులకు విదితమే.

శ్రీ రావ్ హోటల్‌లో ఉద్దేశ పూర్వకంగా తప్పుడు అడ్రసు యిచ్చినట్లు భావించవచ్చునని ఆయన అన్నారు. ఈవిషయాన్ని బొంబాయి పోలీసులకు తెలియ జేయటం జరిగిందని అన్నారు.

నందిగామతా॥లో భూముల అక్రమ బదలాయింపులు

విజయవాడ, ఆగస్టు 9

ఆంధ్ర ప్రభుత్వం భూసంస్కరణల చట్టం అసెంబ్లీలో ప్రవేశ పెట్టి నప్పటి నుండి నందిగామ తాలూకాలో భూముల అక్రమబదలాయింపులు ప్రారంభమయ్యాయి. అసలే ప్రస్తుతం ప్రవేశపెట్టిన భూసంస్కరణల చట్టంలోని లోపాలను పరిశీలించినట్లయితే బోరింగ్‌స్కీములక్రిందనున్న భూమిని మెట్ట భూమిలో చేర్చుటవల్ల మిగిలే భూమి తక్కువగా వున్నది. దీనికి తోడు యీ అక్రమ బదలాయింపుల ద్వారా అది కూడా మిగిలే అవకాశం కనిపించుట లేదు.

ఏదో ఒక పద్ధతిలో తాలూకా ఆఫీసు అధికార్ల సహకారంతో యీ అక్రమ బదలాయింపులు జరుగుతున్నట్లు ప్రతి గ్రామంలోనూ విశ్వసనీయంగా తెలుస్తోంది. దీనికి తోడు, నందిగామ తాలూకాలో భాగమైన జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యుడు ముక్త్యాలరాజా ఎన్నికలలో రైతుబిడ్డ, కూలిబిడ్డ అని ప్రచారంచేశారు. ఎన్నికల అనంతరంకూడా పెనుగంచిప్రోలు సభలో పేదలకోసం, భూ సంస్కరణల కోసం పని చేస్తానని చెప్పారు. కాని మొన్నభూసంస్కరణ చట్టంపై శాసన సభ చర్చల్లో తాను భూసంస్కరణలకు వ్యతిరేకమనీ, రాజు పుట్టుకతో జమీందారుననీ, భూసంస్కరణల చట్టంద్వారా తన భూములు పోతాయనీ, తన సుఖసౌఖ్యాలకు నష్టం వాటిల్లుతుందనీ, అలాంటి భూసంస్కరణలకు తాను వ్యతిరేకమనీ, బలపర్చననీ బాహాటంగాచెప్పారు.

ఈ తాలూకాలో ప్రస్తుతం జరుగుతున్న అక్రమ బదలాయింపుల వెనుక ముక్త్యాల రాజావారి ప్రభావం గణనీయంగా వున్నదని తెలుస్తున్నది.

శ్రీ అచారి డిమాండ్

కాబట్టి ప్రభుత్వం వెంటనే కలుగ చేసుకొని తాలూకా ఆఫీసులద్వారా యిలాంటి అక్రమ బదలాయింపులు జరుగకుండా తగిన చర్యలు తీసుకోవలసినదిగా నందిగామ తాలూకా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ యం.యస్. ఆచారి కోరుతున్నారు.

అలానే మేకతోలు కప్పుకొన్న తోడేలు, ముక్త్యాల రాజా నిజస్వరూపం నేటికైనా అర్థం చేసుకొని మన తాలూకాలోని ప్రజానీకమంతా సక్రమ భూ సంస్కరణలకోసం అధికధరలు తగ్గించేందుకు, కరువు పనులు కల్పించేందుకు జరిగే ఆందోళనా ఉద్యమాలలో అసంఖ్యాకంగా పాల్గొనవలసినదిగా ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు.

రాజమండ్రిలో మౌన ప్రదర్శన

ప్రభుత్వ పంచదార విధానానికి వ్యతిరేకంగా

రాజమండ్రి, ఆగస్టు 9

ప్రభుత్వ పంచదార విధానానికి వ్యతిరేకంగా గత సోమవారంనాడు హెచ్చు మొత్తంలో పంచదారను వినియోగించే వివిధ సంస్థలకు చెందినవారు యిక్కడ మౌన ప్రదర్శన జరిపారు.

ప్రదర్శనలో హోటల్ యజమానుల సంఘం సభ్యులు, మిఠాయి అంగళ్ళ అసోసియేషన్‌సభ్యులు, బిస్, కూల్‌డ్రింకులు తదితరాలు తయారుచేసేవారి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉత్పాదక యంత్రాల నిర్వహణకు సిబ్బంది కొరత

కె. యల్. రావు వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 9

విద్యుత్ ఉత్పాదక యంత్రాలను నడిపే అర్హతలుగల సిబ్బంది వున్నప్పటికి, అనుభవంగల వారు లేరని ఇరిగేషన్‌శాఖమంత్రి శ్రీ కె. యల్. రావు నేడు రాజ్యసభలో తెలియ చేశారు.

ప్రస్తుతం వున్నవారికి అదనంగా శిక్షణ యిచ్చి అనుభవ రాహిత్యాన్ని తొలగించేందుకు తీసుకోవలసిన చర్యలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన అన్నారు.

ఇంద్రప్రస్థ విద్యుత్ కేంద్రంలో సంభవించిన ప్రేలుడుపై ప్రవేశపెట్టిన సావధాన తీర్మానానికి సమాధానం చెబుతూ ప్రస్తుత దశలో అటువంటి నష్టాన్ని దేశం భరించలేదన్నారు.

రాత్రిపూట ధనవంతులు పెద్ద ఉత్సవాలు ఏర్పాటు చేసి విద్యుత్‌ను దుర్వినియోగం చేయటాన్ని నిరోధించేందుకు శాసనాన్ని తయారుచేయాలని శ్రీ భూపేష్‌గుప్తా చేసిన సూచనను ఢిల్లీ అడ్మినిస్ట్రేషన్ దృష్టికి తెస్తానన్నారు.

రాబీ పంటను అధికం చేసేందుకు బృహత్ పథకం

న్యూఢిల్లీ, ఆగస్టు 8

అదనంగా 158 లక్షల టన్నుల రాబీ పంటను పండించటానికి కేంద్ర ప్రభుత్వం బృహత్ కార్యక్రమాన్ని ప్రారంభించ నున్నది.

కేంద్ర ఆహార వ్యవసాయశాఖ ప్రతినిధి నేడిక్కడ పై విషయాన్ని తెలియజేస్తూ దేశంలోని వివిధ ప్రాంతాలలో ఏర్పడిన అనావృష్టి ఫలితంగా ఏర్పడిన నష్టాన్ని పూడ్చటానికి యీ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంక్రింద యీ సంవత్సరం 558 లక్షల టన్నుల రాబీ పంటను పండించడం జరుగుతుందని అన్నారు. గత సంవత్సరం 400 లక్షల టన్నుల రాబీ పంటను పండించడం జరిగింది.

ఈ కార్యక్రమంతోపాటు, ప్రస్తుతం వున్న ఖరీఫ్ పంటలను రక్షించే నిమిత్తం నీటిని సరఫరా చేయటానికి ముమ్మర కార్యక్రమాన్ని అమలు పరచాలని కేంద్రం ఉన్నతస్థాయిలో నిర్ణయించిందని ఆయన తెలియజేశారు.

దేశంలో అనావృష్టికి గురైన అన్ని ప్రాంతాలలో ముఖ్యంగా బీహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలలో నదులు, చెరువులు, సరస్సులనుండి వ్యవసాయ కార్యక్రమాలకు నీటిని సరఫరాచేసే నిమిత్తం పంపుసెట్లను సరఫరా చేయటం జరుగుతుంది. దేశంలో లభ్యమయ్యే డీసెల్, విద్యుత్ పంపుసెట్లన్నిటినీ ఈ కార్యక్రమానికి వినియోగించటం జరుగుతుంది.

అవసరమైతే సినిమాహాళ్ళకు, వినోద కేంద్రాలకు, గృహ వినియోగానికి సరఫరా చేసే విద్యుత్‌లో కోత విధించి, 24 గంటలూ వ్యవసాయ కార్యక్రమాలకు విద్యుత్‌ను సరఫరా చేయవలసిందిగా రాష్ట్రాలను కోరటం జరుగుతుంది.

బావులను లోతుచేయటానికి, నూతనంగా గొట్టపు బావులను తవ్వటానికి దేశంలో లభ్యమయ్యేరిగ్గులన్నింటిని వినియోగించటం జరుగుతుంది.

విద్యార్థులు నిర్వహించే కాలేజీకి ప్రారంభోత్సవం

తిరువనంతపురం, ఆగస్టు 9

కేరళ విశ్వవిద్యాలయం యూనియన్ కళాశాలను రాష్ట్ర హోంమంత్రి శ్రీ కరుణాకరన్ నేడు ప్రారంభోత్సవం చేశారు. పూర్తిగా విద్యార్థులే నిర్వహించే యిటువంటి కళాశాలను దేశంలో ఏర్పాటుచేయటం యిదే ప్రథమం.

కృష్ణాజిల్లాయువజన మహాసభ

విజయవాడలో ఈ నెల 16 వ తేదీన

విజయవాడ, ఆగస్టు 9

కృష్ణాజిల్లా యువజన మహాసభ విజయవాడలో ఆగస్టు 16 వ తేదీ ఉదయం 8 గంటలకు ప్రారంభింపబడుతుంది

ఈ సభలో రాష్ట్ర యువజన నాయకులు శ్రీయుతులు నల్లూరి వెంకటేశ్వర్లు, ప్రతాపరెడ్డి, స్టాలిన్‌బాబు, వర్మ పాల్గొంటారు.

సభ ప్రాతినిధ్యం, నేటికి జిల్లానుండి రాష్ట్ర సంఘానికి చెల్లించిన సభ్యత్వరుసుం ప్రాతిపదికగా జరుగుతుంది. 10 మంది సభ్యులకు ఒక ప్రతినిధి చొప్పున పాల్గొనాలి. 15 వ తేదీ రాత్రి వచ్చినవారికి వసతి ఏర్పాటుచేయబడుతుంది 16 ఉదయం ఉపాహారం, భోజనం ఉచితం.

ప్రతి డెలిగేటు ఒక రూపాయి చొప్పున డెలిగేటు ఫీజు చెల్లించాలి

సౌహార్ద్ర ప్రతినిధులకు రుసుమువుండదు. వసతి ఏర్పాటు చేయబడుతుంది

భోజనం, కాఫీ, టిఫిన్‌ల ఖర్చు వారే భరించాలి.

ఆయా తాలూకా డెలిగేట్లను, ఆతాలూకా యువజన సబ్ కమిటీగాని, అది లేనిచోట్ల తాలూకా పార్టీ కార్యదర్శిగాని ధృవీకరించి పంపాలి

ప్రతినిధులంతా సకాలంలో వచ్చి సభను జయప్రదం చేయవలసినదిగా కృష్ణాజిల్లా యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ కొల్లి నాగేశ్వరరావు కోరుతున్నారు.

"విజయవాడను శుభ్రంగా వుంచండి"

200 మంది విద్యార్థినీ, విద్యార్థుల కార్యక్రమం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఆగస్టు 9

విజయవాడలోని వివిధ విద్యా సంస్థలకుచెందిన 200 మంది విద్యార్థినీ విద్యార్థులు భారత స్వాతంత్ర్య రజతోత్సవాల సందర్భంగా పట్టణ పౌరులకు ఉదాత్తమైన సేవచేయ నున్నారు.

ఆగస్టు 15 నాడు విద్యార్థులు "విజయవాడను పరిశుభ్రంగా వుంచండి" అనే కార్యక్రమాన్ని ప్రారంభించ నున్నారు.

లయోల, మేరిస్‌స్టెల్లా, కె. బి. ఎన్. కళాశాలల, నిర్మలా కాన్వెంట్‌కు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు 8 దళాలుగా రూపొంది పట్టణంలోని పలు ప్రాంతాలను పరిశుభ్రం చేస్తారు.

లయోల కళాశాల జాతీయ సేవా పథకం డైరెక్టరు ఫాదర్ మిరండా నేడు పత్రికా విలేకరులకు పై వివరాలను తెలియజేశారు.

లయోల విద్యార్థుల జాతీయ సేవ పథకం ఆధ్వర్యాన యీ కార్యక్రమం జరగనున్నది.

సమాజంలో అట్టడుగునగల ప్రజల వివరాలను, మురికిపేటల పరిస్థితి గూర్చి యస్. యస్. ఆర్. సభ్యులు సర్వే జరిపారు. సర్వేలో వెల్లడైన విషయాలు తమను చకితులను చేశాయని విద్యార్థులు చెప్పారు

సమాజంలోని దాదాపు 80శాతంమంది ఎలాంటి దారుణ పరిస్థితులలో జీవిస్తున్నారో తమకు మొదటి సారిగా తెలిసిందని విద్యార్థులు చెప్పారు.

యస్. యస్. యస్. క్రింద కొన్ని మురికిపేటల ప్రాంతాలను ఎన్నుకొని వాటి అభివృద్ధికి కృషి చేస్తారు.

పేద విద్యార్థులకు ఆర్థిక సాయం చేస్తారు.

యస్. యస్. యస్.కు కళాశాల యాజమాన్యానికి ఎలాంటి సంబంధం లేదనిస్టుడెంట్స్ సొసైటీ అధ్యక్షుడు శ్రీ వి. టి. యస్. ప్రసాద్ చెప్పారు.

పార్లమెంటు ఆమోదం

కోకింగ్ బొగ్గు గనుల జాతీయం బిల్లుకు

న్యూఢిల్లీ, ఆగస్టు 9

1972 కోకింగ్ బొగ్గు గనుల జాతీయకరణ బిల్లును నేడు రాజ్యసభ ఆమోదించింది. ఈ బిల్లును లోక్‌సభ గతంలోనే ఆమోదించింది.

ఉక్కు శాఖ మంత్రి శ్రీ మోహన కుమార మంగళం బిల్లును ప్రతిపాదించారు. ప్రతిపక్షాల సవరణలను సభ త్రోసిపుచ్చింది.

అంతకుముందు బిల్లుపై జరిగిన చర్చకు మంత్రి సమాధానమిస్తూ భారత్ కోకింగ్ బొగ్గు కంపెనీ మొత్తంగా పునర్‌వ్యవస్థీకరణకు సంబంధించిన విషయాలను గురించి ట్రేడ్‌యూనియన్ల ప్రతినిధులతో సంప్రదించడం జరుగుతుందని అన్నారు. అన్ని ట్రేడ్ యూనియన్‌ల ప్రతినిధులతో సంప్రదింపుల కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.

45 నిమిషాలు ముందు సభ వాయిదా

ఎజెండాలోని కార్యక్రమాల నన్నింటిని నిర్ణీత సమయంకంటే ముందుగానే పూర్తి చేసిన దృష్ట్యా, రాజ్యసభ నేడు 45 నిముషాలు ముందుగానే వాయిదా పడింది.

దౌత్యసంబంధాల (వియన్నా సాంప్రదాయం) బిల్లుతో సహా మొత్తం మూడు బిల్లులను రాజ్యసభ ఆమోదించింది.

బంగ్లాదేశ్, సోవియట్ కమ్యూనిస్టుపార్టీల చర్చలు పూర్తి

మాస్కో, ఆగస్టు 9

సోవియట్ యూనియన్, బంగ్లాదేశ్ కమ్యూనిస్టుపార్టీల ప్రతినిధివర్గాలు సుహృద్భావ వాతావరణంలో చర్చలు జరిపాయని నేడిక్కడ వెలువడిన అధికార ప్రకటనలో తెలియచేశారు.

బంగ్లాదేశ్ కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధివర్గంలో ప్రధాన కార్యదర్శి అబ్దుస్‌సలాం, కేంద్ర కమిటీ సభ్యులు మోనిసింగ్, కార్యదర్శి మహమ్మద్ ఫర్హద్ ఉన్నారు సోవియట్ పార్టీ ఆహ్వానంపై ఇక్కడికి వచ్చిన ప్రతినిధివర్గం జూలై 31 వ తేదీ నుండి ఆగస్టు 4 వ తేదీ వరకు చర్చలు జరిపింది.

రెండు ప్రతినిధివర్గాలు తమ తమ దేశాలలోని పరిస్థితులను, పార్టీల కార్యక్రమాలను తెలియచేసుకున్నాయి.

హిందూస్థాన్ ద్వీపకల్పంలో ప్రస్తుతం శాంతి, సామాజిక ప్రగతి లక్ష్యసాధనకు అనుకూల పరిస్థితివున్నదని సోవియట్ ప్రతినిధివర్గం నొక్కిచెప్పింది. దక్షిణాసియాలోని ఒక భాగమైన ఈ ప్రాంతంలో అనుకూల మార్పుకు యిది చిహ్నం.

రెండుదేశాల ప్రజల ప్రయోజనాలదృష్ట్యా సోవియట్ యూనియన్‌తో ఆర్థిక, రాజకీయ సాంస్కృతిక సంబంధాలను సంఘటిత పరచుకోవలసిన ఆవశ్యకతను బంగ్లాదేశ్ ప్రతినిధివర్గం నొక్కిచెప్పింది.

చిన్న వర్తకులకు ఉపాధి కల్పన

ఆళ్ళగడ్డ పంచాయితీలో

ఆళ్ళగడ్డ, ఆగస్టు 9

కర్నూలుజిల్లా ఆళ్ళగడ్డలో చిన్నవర్తకులు, చేతివృత్తులవారికివ్యాపారము నడుపుకొని జీవించటానికి చౌక రేట్లకు రూములు లేక చాలాకాలంగా ఇబ్బందులపాలు కావటం జరుగుతూవుంది. ఈ పరిస్థితి నిర్మూలనకు దాదాపు లక్ష యాభైవేల రూపాయల వ్యయంతో వ్యాపార ప్రదేశంలో యిరవై నాలుగు రూములనిర్మాణానికి పనిప్రారంభమయింది.

గ్రామీణ ఉపాధి కల్పనకార్యక్రమాలు

ప్రభుత్వ సంతృప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 9

గ్రామీణ ఉపాధికల్పన ముమ్మర కార్యక్రమం 1971-72లో మొత్తంమీద సంతృప్తికరంగా అమలు జరిగిందని ప్రభుత్వం నేడు రాజ్యసభలో చెప్పుకున్నది.

వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ షేర్‌సింగ్ ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానమిస్తూ 875 లక్షల పని రోజులు లక్ష్యంగా పెట్టుకోగా 3.08 లక్షల పని రోజులు పథకం క్రింద ఉపాధి కల్పించబడిందన్నారు. దీనిని అసంతృప్తికరంగా పేర్కొనటం సమంజసం కాదన్నారు.

1972 - 73 కు కేటాయింపులు

రాష్ట్రాలలో అదనపు ఉపాధికల్పనకు 1972-73 లో ప్రత్యేక కార్యక్రమాల క్రింద రు. 48.34 కోట్లు పథకాన్ని ప్రణాళికా సంఘం ఆమోదించిందని లోక్‌సభలో ప్రణాళిక శాఖ స్టేట్‌మంత్రి శ్రీ మోహన్‌ధారియా తెలియజేశారు.

ఈ పథకం మొత్తం 12 రాష్ట్రాలలో అమలు పరచటం జరుగుతుందని ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానంగా మంత్రి తెలియచేశారు.

మిగిలిన రాష్ట్రాల అంచనాలు తయారు చేయవలసి వుందన్నారు.

నేపాల్‌లో 165 మంది మృతి

కొండచరియలు విరిగిపడి

కాట్మండు, ఆగస్టు 9

నేపాల్‌లో ప్రస్తుత వర్షాకాలంలో భారీ వర్షాల వల్ల కొండచరియలు విరిగిపడి 165 మంది మరణించారు వందలాది పశువులు మరణించాయి. నేపాల్ హోంమంత్రి నిన్న నేపాల్ జాతీయ అసెంబ్లీలో పై విషయాన్ని తెలియజేశారు.

సభలు-సమావేశాలు

నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం నెల్లూరులోని పార్టీ కార్యాలయంలో ఆగస్టు 14 వ తేదీ రాత్రి జరుగుతుంది.

చిత్తూరు జిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం లోగడ ప్రకటించినట్లు ఆగస్టు 15,16 తేదీలలో కాక, 17,18 తేదీలలో జరుగుతుంది.

* * *

గుంటూరుజిల్లా మహాసంఘ కార్యవర్గ సమావేశం గుంటూరులోని జిల్లా కమ్యూనిస్టుపార్టీ ఆఫీసులో యీ నెల 13 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమవుతుంది

* * *

ప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ గుంటూరుజిల్లా బ్రాంచి కార్యవర్గ సమావేశం నరసరావుపేటలో ఆగస్టు 14 వ తేదీ ఉదయం 10-00గంటలకు జరుగుతుంది.

రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. గురుమూర్తి సమావేశానికి హాజరవుతారు.

నిజాం వ్యతిరేక పోరాటంలో మరట్వాడా ప్రాంత ప్రజల వీరోచిత పాత్ర

(6 వ పేజీ తరువాయి)

దానిని ఏర్పాటుచేసేందుకు నిర్ణయించారు. ఏర్పాటు చేయబోయే సంస్థకు, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ అనే పేరు పెట్టాలని నిర్ణయించారు. నిజాంపాలనక్రింద బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడం సంస్థ లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. సంస్థకు సభ్యులను చేర్చుకోవడం ప్రారంభించారు. 1938 సెప్టెంబరు 9 న సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అయితే తన అధికారానికి ప్రమాదంగా పరిణమించే కేంద్రీకృతమైన ఏ రాజకీయ సంస్థ ఆవిర్భావాన్ని అనుమతించ కూడదని ప్రభుత్వం గట్టినిర్ణయంతీసుకుంది.

ఫలితంగా నిజాం ప్రభుత్వం, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌ను అది యింకా పుట్టకముందే నిషేధించింది. ప్రభుత్వం విసరిన సవాలును తప్పనిసరిగా ఎదుర్కోవలసి వచ్చింది. వెంటనే నిషేధాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ సత్యాగ్రహం ప్రారంభించడానికి నిర్ణయంతీసుకున్నారు. 1938అక్టోబరు 24వ తేదీన హైదరాబాద్‌లో సత్యాగ్రహం ప్రారంభిస్తానని స్టేట్ కాంగ్రెస్ మొదటి అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ గోవిందరావు నానాల్ ప్రకటించారు.

ఆయన అంతకు మునుపు మహారాష్ట్ర పరిషత్ అధ్యక్షులుగా వ్యవహరించారు. శ్రీ గోవిందరావు నానాల్ తో పాటు సత్యాగ్రహం చేసిన దళంలో కామ్రేడ్ రావి నారాయణరెడ్డి ఉన్నారు. తర్వాత స్వామి రామానంద తీర్థ, రెండవ దళం నాయకునిగా అక్టోబరు 27 న సత్యాగ్రహం ప్రారంభించారు. 1938 డిసెంబరు 24వరకు అంటే సరిగ్గా రెండు మాసాలపాటు సత్యాగ్రహ ఉద్యమం కొనసాగింది. డిసెంబరు 24న గాంధీజీ సలహామేరకుసత్యాగ్రహ ఉద్యమాన్ని విరమించారు. అతర్వాతకొంత సంక్లిష్టవాతావరణంఏర్పడింది. ఆసమయానికల్లా ఆర్యసమాజమూ, హిందూమహాసభ కూడా రంగంలోకి ప్రవేశించాయి మతతత్వ పోరాటానికీ, రాజకీయ పోరాటానికీ మధ్య విస్పష్టమైన విభజన రేఖ గీయవలసిన అవసరం ఏర్పడింది.

1938 సత్యాగ్రహ ఉద్యమాన్ని, తమ ప్రజాతంత్ర హక్కుల పరిరక్షణ కోసం హైదరాబాద్ ప్రజలు రాష్ట్ర వ్యాపితంగా మొట్టమొదటి సారిగా చేపట్టి, ఐక్యరాజకీయ కార్యాచరణగా పరిగణించవచ్చు. ఈ ఉద్యమంలో మరాట్వాడా ప్రజలు గణనీయమైన పాత్ర నిర్వర్తించారు. హైదరాబాద్ మినహాయిస్తే, ఔరంగాబాద్‌లో తప్ప మరే కేంద్రంలోనూ సత్యాగ్రహ పోరాటాలు జరగలేదు. ప్రజలు ధైర్యంగా పోలీసులఅమానుష దాడులను ఎదుర్కొన్నారేకానీ మడమ తిప్పలేదు. వందలాదిమంది అరెస్టయ్యారు.

అయితే సత్యాగ్రహ ఉద్యమాన్ని ఆకస్మాత్తుగా ఉపసంహరించుకునే సరికి, సత్యాగ్రహ దళాల్లో చేరడానికి ముందుకొచ్చిన వందలాదిమంది నిరాశా నిస్పృహలకు గురయ్యారు.

కార్మిక సంఘాలు

ఈ కార్యాచరణతో పాటు, కార్మిక సంఘాల నిర్మాణంకూడా ప్రారంభమైంది. 1938 లో ఔరంగాబాద్‌లో, అరుణపతాక ఛాయల్లో శ్రీ బ్రెయిలీ అధ్యక్షతన మొట్టమొదటి కార్మిక సమావేశం జరిగింది. కమ్యూనిస్టు సిద్ధాంతం అనేకమందిని ఆకర్షించింది.

అయితే అప్పటికి కమ్యూనిస్టుపార్టీ ఏర్పాటు కాలేదు. కమ్యూనిస్టుపార్టీ ఏర్పాటు కాకపోయినా ప్రభుత్వానికిమాత్రం "ఎర్ర బూచి" కనబడ్డది. ఫలితంగా శ్రీయుతులు వాగ్మేర్, జి. ఎమ్. మరాఫ్, హబీబుద్దీన్, డి. ఎల్. పఠక్, దేశాయ్‌లను కమ్యూనిస్టు లంటూ ప్రభుత్వం అరెస్టు చేసింది.

కామ్రేడ్ చౌదరి, ఎరవాద, నానిక్ జైళ్ళలో 2 ఏళ్ళపాటు జైలుశిక్ష అనుభవించి తిరిగి హైదరాబాద్ రాష్ట్రంలోకి వచ్చాక 1942 లో కమ్యూనిస్టుపార్టీ ప్రప్రథమంగా ఏర్పాటైంది.

1942-46 ప్రాంతంలో మరాట్వాడాలో ఒకవైపు ప్రజల రాజకీయ చైతన్యమూ పెరిగింది. మరో వైపు కమ్యూనిస్టుపార్టీ ఉద్యమమూ పెరిగింది. 1938 సత్యాగ్రహం ఏ సమస్యలనూ పరిష్కరించలేకపోయింది.

స్టేట్ కాంగ్రెస్ పై నిషేధాన్ని ఎత్తివేయనే లేదు. సంస్థ ప్రజల్లోకి చొచ్చుకపోవలసిన అవసరం ఏర్పడింది. ఆ మేరకు ప్రాంతీయ సంస్థలను పునరుద్ధరించేందుకు, రాజకీయ స్వభావంగల ప్రజా కార్యాచరణ ప్రారంభించేందుకు నిర్ణయం తీసుకున్నారు. మహారాష్ట్ర పరిషత్ నిర్మాణాన్ని పునరుజ్జీవింపచేశారు. విస్తృత ప్రాతిపదికపై సభ్యులను చేర్చుకోవడం ప్రారంభించారు.

కమ్యూనిస్టులు ఒకవైపు పరిషత్‌లో పనిచేస్తూనే, జిల్లా స్థాయి కార్యకర్తలుగా బాధ్యతాయుతమైన పదవులు నిర్వహిస్తూనే, మరొకవైపు ఔరంగాబాద్, నాందేడ్ ప్రాంతాల్లో స్వతంత్రమైన కార్మిక వర్గ సంఘాలను ఏర్పాటు చేస్తూ వచ్చారు. ఈ దశలో నిజాంకు వ్యతిరేకంగా మరో పోరాటం-నిర్ణయాత్మకమైన పోరాటం జరిపేందుకు అవకాశాలు ఏర్పడుతున్నాయి.

యుద్ధం ముగిసింది. జాతీయ నాయకులు జైళ్ళనుంచి విడుదలై వచ్చారు. జాతీయ చైతన్యం వెల్లువలా ఉప్పొంగుతున్నది. బ్రిటిష్ సామ్రాజ్యవాదులపైనా, వారి బంట్లపైనా ఎప్పుడు ఆఖరు దాడి నిర్ణయాత్మకమైన దాడి జరుపుదామా? అని అసహనంతో వేగిపోతున్నారు.

ఐక్య పోరాటానికి, విజయవంతమైన పోరాటానికి అన్ని పరిస్థితులు పరిపక్వమయ్యాయి. కమ్యూనిస్టు వ్యతిరేక కార్చిచ్చును రేపటానికి యీ పరిస్థితులు సరిగ్గా సరిపోతాయని జాతీయ నాయకత్వం అనుకుంది అన్ని సమిష్టి సంస్థలనుంచి కమ్యూనిస్టులను తొలగించారు హైదరాబాదులో కూడా యిదే పని జరిగింది.

ఫలితంగా ఐక్యఉద్యమం ఛిన్నాభిన్నమై పోయింది. ఈ సందర్భంగా ఒక ఆసక్తికరమైన ఘటన జరిగింది. ఉమ్మడి సంఘాలనుంచి కమ్యూనిస్టులను తొలగించడం గాంధీజీకి అట్టే ఇష్టం లేనట్లుంది. స్టేట్‌కాంగ్రెస్‌లో కమ్యూనిస్టుల ఉనికి కొనసాగింపువట్ల తన సుముఖతను వ్యక్తం చేస్తూ గాంధీజీ స్వామీజీకి ఒకలేఖ రాశారు.

స్వామీజీ 60 వ జన్మదినోత్సవ సందర్భంగా వెలువరించిన ప్రత్యేక సంచికలో వ్యాసంరాస్తూ ప్రముఖ గాంధేయవాది శ్రీ అచ్యుతభాయ్‌దేశ్ పాండే పై విషయాన్ని స్పష్టంగా చెప్పారు. ఏదిఏమైనా గాంధీ సలహాను పాటించలేదు. ఫలితంగా 1945-46 నుంచి హైదరాబాద్‌లో జరిగిన నిజాం వ్యతిరేక పోరాటం చీలిపోయి రెండు సమాంతర రేఖలపై నడిచింది.

పోరాటానికి ఒకవైపు స్టేట్ కాంగ్రెస్, మరోవైపు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం వహించాయి.

1945 ప్రాంతానికే, కమ్యూనిస్టు పార్టీ పురోగతి చూచి ప్రభుత్వానికి కన్ను కుట్టింది.

ఉద్యమాలు

తరతరాలనుంచి ఫ్యూడల్ పెత్తందారీ తనానికి చిహ్నంగాఉన్న "బేగార్" పద్ధతిని ఉల్లంఘిస్తూ ప్రజా బాహుళ్యం కార్యరంగంలోకి దుమికింది.

ఫ్యూడల్ దాస్య బంధనాలనుంచి విముక్తి కోసం పోరాడవలసిందిగా పిలుపు ఇస్తూ ఎర్రజెండా నాయకత్వాన పల్లెపల్లెలో జైత్రయాత్రలు ప్రారంభమయ్యాయి. పోరాటాల సందర్భంగా దేశ్‌ముఖుల గూండాలతో అక్కడక్కడా ఘర్షణలు జరిగాయి. మరాట్వాడాలో కూడా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన ఒక వైపు గ్రామీణ ప్రాంతాల్లో ధాన్యం లెవీ పద్ధతికి వ్యతిరేకంగానూ, మరో వైపు పట్టణాల్లో చౌకధాన్యం కోసం ఉద్యమాలు ప్రారంభమయ్యాయి. ఈ రెండు పోరాటాలు కొనసాగించడంతోపాటు కమ్యూనిస్టుపార్టీ స్పష్టమైన రాజకీయ లక్ష్యాలను నిర్దేశించుకుంది. మరాట్వాడాలోకమ్యూనిస్టుపార్టీ ప్రభుత్వాన్ని కూలదోయవలసిందిగా బహిరంగంగానే పిలుపు యిచ్చింది. ఈ అన్ని పోరాటాలను సమన్వయం చేసుకుని నిజాం పాలనకు వ్యతిరేకంగా ఏకముఖ పోరాటాన్ని నడపవలసిన అవసరం ఏర్పడింది.

1946 మధ్యలో రాష్ట్ర పార్టీ నాయకులంతా ఒకచోట సమావేశమై కార్యాచరణ కార్యక్రమాన్ని రూపొందించారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతాంగ పోరాటాలను, పట్టణ ప్రాంతాల్లో సార్వత్రిక సమ్మెలను, ముఖ్యంగా మిల్లు కార్మికుల సార్వత్రిక సమ్మెను ప్రారంభించాలని నిర్ణయించారు.

ఈ నిర్ణయం మేరకు, 1946 ఆఖరులో మిల్లు కార్మికులు రాష్ట్ర వ్యాపితంగా సమ్మె ప్రారంభించారు. నాందేడ్ మిల్లు కార్మికులు రెండు నెలలకు పైగా సమ్మె పోరాటాన్ని కొనసాగించారు. ఔరంగాబాద్‌లో 72 రోజుల పాటు సమ్మె జరిపారు. సమ్మె ఫలితంగా రోజుకు 8 గంటల పనిని సాధించారు, కార్మికులు పోరాటాల అనుభవం మూలంగా కాకలు తీరిన యోధులయ్యారు.

ఈ సమయానికి, ప్రభుత్వం చేపట్టిన దమనకాండ ఫలితంగా కమ్యూనిస్టుపార్టీ రహస్య జీవితం గడపవలసి వచ్చింది. మరాట్వాడా ప్రాంతంలో కొంతమంది ప్రముఖ కమ్యూనిస్టు నాయకులను అరెస్టు చేశారు అరెస్టు కాని వారు గ్రామాల్లో కార్యాచరణ ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సాయుధ కార్యాచరణ ప్రారంభించే ఉద్దేశంతో 1947 ప్రారంభానికే కొన్నిచోట్ల సరిహద్దు శిబిరాలను ఏర్పాటు చేశారు, ఆ తర్వాత సాయుధ కార్యాచరణ ప్రారంభమైంది. ఔరంగబాద్ జిల్లాలోని బ్రమతన్ కష్టమ్ కేంద్రంపై దాడి చేసిన సందర్భంలో ఒక రజాకార్ తుపాకిగుండుదెబ్బకుగురై ప్రముఖయువకవి, విద్యార్థి నాయకుడు అయిన కామ్రేడ్ రాక్షస భయంకర్ నేలకొరిగారు.

1947 నవంబరు 16 వ తేదీన ఈ ఘటన జరిగింది.

మరాట్వాడాలో కమ్యూనిస్టు పార్టీ ప్రప్రథమంగా రక్తతర్పణ చేసింది. ఆ రోజునే. వేలాది పోరాట యోధులు సాయుధ కార్యాచరణలోకి దుమికింది ఆ రోజునే.

దేశ వ్యాపితంగా త్వరితగతిని జరుగుతున్న రాజకీయ పరిణామాల వత్తిడికి తట్టుకోలేక 1946 జులైలో నిజాం స్టేట్ కాంగ్రెస్‌పై నిషేధాన్ని ఎత్తివేశారు. ఫలితంగా రాష్ట్రవ్యాపితంగా రాజకీయ కార్యక్రమాలు తిరిగి జీవం పోసుకున్నాయి. మరాట్వాడాలో కృతనిశ్చయులైన కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో ఉన్నందున అక్కడ త్వరితగతిని రాజకీయ కార్యక్రమాలు సంచలనం ప్రారంభమయింది. ఇండియన్ యూనియన్‌లో హైదరాబాద్ విలీనం, రాష్ట్రంలోబాధ్యతాయుతప్రభుత్వం స్థాపన అనే రెండు ప్రధాన సమస్యలపై స్టేట్‌కాంగ్రెస్ ఖచ్చితమైన వైఖరితీసుకుంది. పై డిమాండ్లను వ్యక్తీకరిస్తూ 1947 అగస్టు 7 న ప్రదర్శనలు, సభలూ, సమావేశాలు జరపవలసిందిగా స్టేట్ కాంగ్రెస్ పిలుపుయిచ్చింది

నిజాం, ఇత్తెహాదుల్‌ముసల్మీన్ అప్పటికింకా "ఆజాద్ హైదరాబాద్" అనే భావనలో కలలు కంటున్నారు. స్టేట్ కాంగ్రెస్ యిచ్చిన పిలుపు తమ కలలను సవాలు చేస్తున్న విషయాన్ని పసిగట్టారు. ఇదే సమయానికి కమ్యూనిస్టులు యింకొక్క అడుగు ముందుకేసి హైదరాబాద్ స్టేట్‌ను రద్దు చేయవలసిందిగా పిలుపు యిచ్చారు.

దమనకాండ

1945-47 ప్రాంతంలో కమ్యూనిస్టుల పైన, ముఖ్యంగా తెలంగాణాలో కమ్యూనిస్టులపైన దాడిచేసిన ప్రభుత్వ దమనకాండ యంత్రాంగం ఈ సారి కాంగ్రెస్ వాదులపై దాడి ప్రారంభించింది. 1947 అగస్టు 15 న భారత దేశం స్వాతంత్ర్యం పొందింది. హైదరాబాద్ గడ్డపై జాతీయ పతాకావిష్కరణ వివాదగ్రస్త సమస్య అయింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా సహాయ నిరాకరణ ఉద్యమం ప్రారంభించవలసిందిగా పిలుపు యిచ్చారు. ఫలింగా వేలాది మందిని అరెస్టు చేశారు. పిలుపు యిచ్చిన మూడు నెలల్లోనే 20 వేలమందిని అరెస్టు చేసి జైళ్ళల్లో కుక్కారు.

అటు తెలంగాణాలోనూ, ఇటు మరాట్వాడాలోనూ ఉవ్వెత్తున లేచిన ప్రజాక్రోధాగ్నులతో నిజాం ఉక్కిరి బిక్కిరి అవుతున్నాడు. సరిగ్గా ఈ సమయంలో ఉన్నత స్థాయిలో సంప్రదింపులు ప్రారంభమయ్యాయి దాంతో నిజాం కాస్త ఊపిరిపీల్చుకున్నాడు. చర్చల ఫలితంగా 1947 నవంబరులో ఒక ఒప్పందం కుదిరింది. కాంగ్రెస్ నాయకులను జైళ్ళనుంచి విడుదల చేశారు.

కాంగ్రెసు నాయకులను విడుదల చేస్తే కనీసం ఒక్క పోరాట రంగంలో అయినా కాస్త ప్రశాంతత ఏర్పడుతుందని నిజాం ఆశించాడు. అయితే మరాట్వాడా ప్రజలు 1947 నవంబరులో కుదుర్చుకున్న ఒప్పందంలో అనుకూల అంశాలున్నట్లు భావించలేదు అందుకు కారణాలు యివి:

ఈ ఒప్పందం మేరకు ఇండియన్ యూనియన్‌తో హైదరాబాద్ కు మూడు అంశాలపై మాత్రమే సంబంధాలుఫుంటాయి. అదైనా ఒక్క సంవత్సరంపాటు మాత్రమే పోతే ఈ ఒప్పందం నిజాం సైనిక దళాలకు ఆయుధ సరఫరా పునరుద్ధరణ సౌకర్యం స్పష్టంగా కల్పించింది.

అంతకుమునుపు, అంటే ఉద్రిక్త పరిస్థితి ఉన్న సమయంలో ఆ ఆయుధ సరఫరాను నిలిపివేశారు. ఇక మూడవ అంశం, నిజాం దూతలు అటు ఢిల్లీలో సంభాషణలు కొనసాగిస్తూంటే, ఇటు రజాకార్లు ప్రజల జీవితాన్ని నరకప్రాయం చేస్తున్నారు. అంతకంతకు పరిస్థితి తీవ్రం కాసాగింది. అసహన పూరితం కాసాగింది. ఆ సందర్భంలో కాంగ్రెస్ ప్రతినిధిగా స్వామీజీ పై విషయాలన్నింటినీ స్పష్టంగా బహిర్గతం చేశారు

బహిర్గతం చేయబడమేకాక, పోరాటాన్ని కొనసాగించడం తప్ప మరోమార్గం లేదని స్పష్టంగా ప్రకటించి 1948 జనవరి 26 న ఆయన హైదరాబాద్ స్టేట్‌లో ప్రవేశించారు. ప్రవేశించిన వెంటనే అరెస్టు చేశారు. ఆఖరు ఘట్టంలో హైదరాబాద్ విముక్తి కోసం జరిగిన పోరాటం - అంతకుమునుపు పోరాటానికి భిన్నమైనది.

రజాకార్ల దుండగాలు

రజాకార్ల హింసాకాండ కార్యకలాపాల మూలంగా మరాట్వాడాలో ఏ కార్యాచరణ చేపట్టాలన్నా దుర్భరమైపోయింది. తెలంగాణాలో లాగా, మరాట్వాడాలో పటిష్టమైన సమరశీలమైన ప్రజా పునాదులు లేవు. ఆ కారణంగా చురుగ్గా పని చేసే కాంగ్రెస్ కార్యకర్తలంతా బయటకొచ్చి సరిహద్దు శిబిరాలను ఏర్పాటుచేశారు. తర్వాత మరాట్వాడా సరిహద్దు ప్రాంతమంతటా శిబిరాలు ఏర్పాటయ్యాయి. దాదాపు 50 శిబిరాలు ఏర్పడ్డాయి శిబిరాలు ఏర్పాటు చేసుకున్న వెంటనే సాయుధ దాడులు ప్రారంభించారు. గ్రామాలపైన దాడులుచేసి పోలీసు పటేళ్ళ రికార్డులను దగ్ధం చేశారు. సరిహద్దుల్లోని కష్టమ్స్ కేంద్రాలను ధ్వంసం చేశారు.

అదే సమయంలో రజాకార్ గుండాలపైకూడా దాడులు చేశారు. సమన్వయ పద్ధతిలో దాడులు ప్రారంభించి ఒకేసారి మరాట్వాడా ప్రాంతంలోని దాదాపు అన్ని రైలు, టెలిగ్రాఫ్, టెలిఫోన్ కమ్యూనికేషన్లనుధ్వంసం చేశారు ఈ సందర్భంగా ఒక సాహసోపేతమైన దాడినిగూర్చి ఇక్కడ ప్రస్తావించాలి. నాందేడ్ జిల్లా ఉమ్రిపట్టణంలోని బ్యాంకుపై మెరుపుదాడి జరిపి అక్కడ వున్న కావలదార్లను హతం చేసి డబ్బు, దనకం తీసుకెళ్ళారు. ఈ పోరాటాల్లో పది పండెండు మందికి పైగా వీరోచిత యువకులు లక్ష్య సాధన కోసం ప్రాణాలర్పించారు. శ్రీయుతులు పన్సేరే, మాషూనాగపుర్కర్, బాహవ్ కనాడీ, రంగనాథ్‌మచే, శ్రీధర్ రావ్‌వర్తక్, శంకర్ జాదవ్, బహిర్జీ, లాకాలమనీ, దేవ్‌రాక్ మరి కొంతమంది యువకులు ప్రాణత్యాగం చేశారు.

ఈ సమయానికి తెలంగాణా ప్రాంతంలో ఉధృత స్థాయిలో పోరాటం జరుగుతున్నది. అంతేకాక ఆ పోరాటానికీ, ఈ పోరాటానికీ మధ్య గుణాత్మకమైన మార్పుకూడా వుంది.

మరాట్వాడాలో దాడులు జరిగితే, తెలంగాణా ప్రాంతంలో సాయుధ పోరాటం జరిగింది. సాయుధులైన, సుశిక్షితులైన "దళా"లుగా ఏర్పడి పోరాటం ప్రారంభించారు. నిజాం వ్యతిరేక పోరాటం, భూమికోసం పోరాటం రెండూ కలగలిసిపోయాయి విస్తీర్ణ ప్రాంతాలను విముక్తి చేసి, అక్కడవున్న లక్షలాది ఎకరాలభూమిని, వ్యవసాయ పనిముట్లను, పశువులను పేదలకు పంచిపెట్టారు. మరాట్వాడా ప్రాంత దాడులకూ, తెలంగాణా ప్రాంత సాయుధ పోరాటానికీవున్న భేదం యిది. అందుకే యీ పోరాటాన్నిచూచి జాతీయ బూర్జువా నాయకత్వం గడగడ లాడి పోయింది. 1947నవంబరుఒప్పందంలో సంతకం చేసిన ఇండియన్ యూనియన్ ప్రభుత్వం, ఒప్పందం మేరకు సంవత్సరంపాటు ఆగకుండానే వెంబడే సైన్యాలను తరిమింది. అటు రజాకార్లను. ఇటు కమ్యూనిస్టులను ఇద్దరినీ ఒకేసారి అణచివేసే రెండు లక్ష్యాలతో ఇండియన్ యూనియన్ సైన్యాలను తరలించింది. రాష్ట్ర ప్రజల, ముఖ్యంగా తెలంగాణా వీరుల సమ్మెట పోట్లతో అపాటికే బలహీన పడిపోయి ఉన్న ఫ్యూడల్ వ్యవస్థ భారతసైన్యం ప్రవేశించే సరికి గడగడ లాడిపోయింది. దిక్కుతెలియక నిజాం శాంతి ప్రతిపాదనలు చేశాడు. నిజాం పాలననుంచి హైదరాబాద్ విముక్తి కోసం జరిగిన పోరాటం అంతటితో ముగిసింది. అయితే కమ్యూనిస్టు పార్టీ 1951 వరకు నిర్విరామంగా పోరాటం కొనసాగించింది.

ఫ్యూడల్ వ్యతిరేకపోరాటంద్వారా సాధించిన ప్రయోజనాలను సంరక్షించుకునే లక్ష్యంతో వేలాది తెలంగాణా వీరులు రక్త తర్పణచేశారు. పోరాటం ఇలా తీవ్రంగా సాగుతున్న సమయంలోమరాట్వాడాలోకూడా వేలాది వీరులు వారితో భుజం భుజం కలిపి పోరాడారు. ఉమ్మడి లక్ష్యసాధన కోసం అనేకమంది ప్రాణాలర్పించారు,

సాయుధ పోరాటం విరమించిన తర్వాత 1952 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లోకూడ యీ విషయాన్ని ప్రజలు స్పష్టంగా రుజువు చేశారు తర్వాత భూసంస్కరణల చట్టాన్ని ప్రవేశపెట్టారు. నిజానికి దాన్నొక గొప్ప విజయంగా భావించొచ్చు. తర్వాత 1956 లో హైదరాబాద్ స్టేట్ రద్దయిపోవడంతో ఫ్యూడల్ వ్యవస్థ సంపూర్ణంగా నిర్మూలించబడింది.


తలనొప్పా?
AMRUTANJAN
Pain Balm
Amrutanjan Ltd.

అమృతాంజనం
చప్పున పోగొడుతుంది!

తలనొప్పి, జలుబులు, బెణుకులు, కండరాలనొప్పి- - వీటిని చప్పున చల్లగా తగ్గించుకోండి. బాధగా ఉన్న చోటుమీద అమృతాంజనం రాయండి. వెంటనే గుణం ఇస్తుంది. 75 సంవత్సరాలకుపైగా ఇంటింటి దీపమై వెలుగుతోంది అమృతాంజనం! ఎప్పుడూ ఒక సీసా దగ్గర ఉంచుకోండి. అమృతాంజనం ఆదాచేసే పెద్ద సీసాలలోనూ, చిన్న డబ్బాలలోనూకూడా దొరుకుతోంది.

అమృతాంజనం 10 ఔషధాలు కలిసినది నొప్పులను, జలుబులను చప్పున, చల్లగా తగ్గిస్తుంది.

అమృతాంజన్ లిమిటెడ్

ఇక ఇప్పుడు-పేదరికం మీద రెండోదాడి



ది ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ లి.
శాఖను ఈవేళ, 11వ ఆగస్టు, 1972న
విశాఖపట్నంలో
రాష్ట్రపరిశ్రమల మంత్రి
శ్రీ జె. వెంగళరావు గారి చే
ప్రారంభోత్సవం.

విశాఖపట్నంలో

త్వరలోనే, మరికొన్నిచోట్ల
దండయాత్రలు!

పారిశ్రామిక రంగంలో పేదరికంమీద యుద్ధం జరిపి గెలవాలి. అందుకే, మా ఆర్థిక సహాయంతో, పరిశ్రమలు-చిన్నరకం, మధ్యరకం-దాదాపు రోజుకొకటి చొప్పున స్థాపించటానికి. తోడ్పడుతున్నాము.

ఈనాడు, సంస్థలకు మేము అందచేస్తున్న ఆర్థిక సహాయం, సబ్సిడీలూ, పన్నుల మినహాయింపులూ, అప్పులు తీర్చటానికిస్తున్న గడువులూ, ఇటువంటి సౌకర్యాలన్నీ, వర్ధమాన విశాఖపట్టణప్రాంతంలో, కొత్తగా పైకిరాబోతున్న పరిశ్రమలకు అందుబాటులో ఉండేటట్టుచేయటానికి, మా మొదటిశాఖను అక్కడ తెరుస్తున్నాము. మా ఆర్థిక సహాయంద్వారా, ఆప్రాంతంలో, దాదాపు 250 చిన్నరకం పరిశ్రమలు ఇప్పటికప్పుడే ప్రయోజనం పొందాయి. ఇంకా ఎక్కువ పరిశ్రమలు, ఈసౌకర్యం వినియోగించుకోవచ్చును. రోజుకోపరిశ్రమ పేదరికాన్ని రానివ్వదన్న విషయం గుర్తుంచుకోండి!

ఆంధ్రప్రదేశ్‌ని, పారిశ్రామికంగా ప్రగతి పథాన నడిపిస్తున్నది ది ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ లిమిటెడ్

APSFINC

ది ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్
కార్పొరేషన్ లిమిటెడ్
హెడ్ ఆఫీసు: 5-9-194 చిరాగ్ అలీ లేన్, హైదరాబాదు-1 ఆం. ప్ర.
విశాఖపట్నం బ్రాంచి: 30-15-69, దాబాగార్డెన్స్,
విశాఖపట్నం-4.

బాక్సాఫీస్ వసూళ్లలో నూతనాధ్యాయాన్ని ప్రారంభించిన అపూర్వ వర్ణ చిత్రం!

కృష్ణ సమర్పించు **జయప్రద పిక్చర్స్**

4వ వారం

పండంటి కాపురం

ఈస్ట్‌మన్ కలర్

ఈనాడు కట్టుకున్న బొమ్మరిల్లు
కావాలి ముందుముందు పొదరిల్లు

ఏమమ్మో జగడాల వదినమ్మో
ఎగిరెగిరి పడతావు ఎందమ్మో

చిన్నవదిన స్వార్థాన్ని నువ్వెంత కప్పిపుచ్చినా
నేను మాత్రం సహించను వదినా!

పిల్లలు ఆడుకునే ఆటవస్తువుల్ని లాక్కుపోవటం
ఆపసిహృదయాల్ని గాయపరచటం అమానుషత్వం!

పూర్ణా రిలీజ్.

NAVRANG

మీరు మళ్ళీ మళ్ళీ వినాలనుకుంటున్న ఈ చిత్రంలోని పాటలు గ్రామ
ఫోన్ రికార్డులు అన్నీ విడుదలైనాయి! మీ ఊళ్ళో డీలర్‌ను అడగండి!!

నిర్మాత: **జి. హనుమంతరావు** స్క్రీన్‌ప్లే- దర్శకత్వం **పి. లక్ష్మీదీపక్**

కథ: ప్రభాకరరెడ్డి డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ: వి.యస్.ఆర్.స్వామి W.I.C.A., మాటలు: మద్దిపట్ల సూరి సంగీతం కోదండపాణి కూర్పు: కోటగిరి గోపాలరావు కళ: అనంతరామ్